


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 9, మార్చి 2024 | 16 పేజీలు






# హర హర మహాదేవ
# శంభో శంకర..!





**ప్రభాతవార్త, సూర్యాపేట :** మహాశివరాత్రి పర్వదిన వేడుకుల అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో ప్రజలు జరుపుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శివాలయాలు శక్తులతో కిక్కిరిసాయి. వేకువజామునే భక్తులు ఆలయాలకు క్యూకట్టారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి మరింత ప్రత్యేకమైంది. అత్యంత విశిష్టమైనదిగా పరమ పవిత్రమైనదిగా భావిస్తారు. ఇసుక వేస్తే రాలనంత భక్తుల రద్దీ ఆలయాల్లో కనిపించింది. అభిషేకాలు, పూజలతో పరమశివుడిని ప్రార్థించారు. భక్తుల పాలిట కల్పతరువు అయిన పరమశివుడిని రోజంతా ప్రత్యేక పూజలు చేపట్టి భగవంతుడి కృపకు పాత్రులు అయ్యారు. రెండు రోజుల ముందుగానే ఆలయాలను విద్యుత్ దీప కాంతులతో అలంకరించారు. పూజలు, భజనలతో శివనామస్మరణం మారుమ్రోగింది. లింగాష్టకం, శివపంచాక్షరి జపించారు. భక్తి ప్రపత్తులతో రుద్రాభిషేకాలు చేపట్టారు. పరమశివుడు అభిషేక ప్రియుడు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు అభిషేకాల్లో పాల్గొని భగవంతుడి కృపకు పాత్రులయ్యారు.

- అభిషేకాలతో పరమశివుడి ఆరాధన
- భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు
- భక్తుల పాలిట కల్పతరువు పరమ శివుడు
- కన్నులవిందుగా తిలకించిన శివపార్వతుల కళ్యాణం
- భక్తిప్రపత్తులతో రుద్రాభిషేకాలు
- మేళ్లచెరువులో ప్రారంభం అయిన మహాశివరాత్రి వేడుకలు

2లో...

## ప్రత్యేక అధికారులకు
# దక్కని చెక్ పవర్

- గాడి తప్పుతున్న పంచాయతీల పాలన
- నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి అందని ఉత్తర్వులు

**గుండాల ప్రభాతవార్త :** నెల రోజులు గడిచిపోతున్నా ప్రత్యేక అధికారులకు చెక్ పవర్ దక్కలేదు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారవుతుంది. కనీసం గ్రామాల్లోని పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితి నెలకొన్నడంతో చిరు ఉద్యోగులు అర్ధాకలితో అలమటించాల్సిన దుస్థితి గ్రామాల్లో నెలకొన్నది.

పల్లెల్లో సర్పంచ్ పదవీకాలం ముగియడంతో ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేక అధికారుల చేతుల్లోకి పగ్గాలు వెళ్లాయి. పట్టుమని పది రోజులు గడవకముందే గ్రామపంచాయతీల ఖజానాలో ఉన్న నిధుల దారి మళ్లింపులు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ ఒకవైపు రాబోయే వేసవి సీజన్‌లో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారులుగా బాధ్యత నిర్వహిస్తున్న క్షేత్ర సహాయ అధికారులకు స్పష్టమైన ఆదేశాలను ఒకవైపు ఆదేశిస్తూనే మరోవైపు పంచాయతీ నిర్వహణలో భాగంగా గ్రామపంచాయతీలో ఉన్న స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులను ప్రభుత్వం గత పది రోజులు ఉండి గుట్టుచప్పుడు కాకుండా కొన్ని గ్రామాల నిధులను దారి మళ్లిస్తున్నట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసింది.




2లో...

## ఈ నెల 11వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలకు భద్రాద్రిలో శ్రీకారం

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.**



నల్లగొండ, అర్బన్ ప్రభాతవార్త : ఈ నెల 11వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను భద్రాద్రి రాముడు సమక్షంలో మహిళల పేరిట రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రిగా మహిళలకు అందిస్తామని రాష్ట్ర భవనాల సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం నలగొండ పట్టణంలో 326 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హౌజింగ్ బోర్డు వెనక పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు. నల్లగొండ పట్టణంలో 326 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, నల్లగొండ చుట్టూ 700 కోట్ల రూపాయల వ్యయంతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి వచ్చే నెలలోనే టెండర్లు పిలువనున్నట్లు రెల్లడించారు.

2వ పేజీలో...

# హరహర మహాదేవ శంభో శంకర..!

మొదటి పేజీ తరువాయి



శివపార్వతుల కళ్యాణాన్ని మహాశివరాత్రి పర్వదినంగా జరుపుకుంటున్న నేపథ్యంలో భక్తులు కన్నులవిందుగా తిలకించారు. జాగారం చేశారు. ఉపవాస దీక్షలు, జాగారం చేస్తే మంచిదని భావించిన భక్తులు సదరు కార్యక్రమాలను నిర్వహించారు. పరమేశ్వరుడిని ఆరాధించడమే కాకుండా తప్పులు చేయకూడదని, అబద్ధాలు ఆడకూడదని విశ్వసిస్తారు. సంవత్సరం పొడువునా ఏ పూజలు చేయని వారు మహాశివరాత్రి రోజు పరమేశ్వరుడిని ప్రార్థిస్తే శివసన్నిధి పొందినట్లు పురాణాల్లో పేర్కొన్నారు. పాపాత్ములు కూడా శివరాత్రి రోజున పూజలు నిర్వహిస్తే మంచి జరుగుతుందని నమ్మకం. ప్రాపంచికల లక్ష్యాలతో ఉన్నవారు ఈ రోజును శివుడు తన శతృవులందరిని జయించిన రోజుగా చూస్తారు. యోగా శాస్త్రానికి మూలకారుకుడైన ఆదియోగి, ఆది గురువుగా చూస్తారు. ధ్యానంలో ఎన్నో వేళ సంవత్సరాలు ఉన్న తరువాత ఒక రోజు ఆయన పూర్తిగా నిశ్చలుడు అయ్యాడు. సదరు రోజే మహాశివరాత్రి అని పేర్కొంటారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మేళ్ళచెరువు, పిల్లలమర్రి, తదితర శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. భక్తులతో ఆలయాలు నిండిపోయాయి. మొక్కులు చెల్లించుకున్నారు. మేళ్లచెరువు శ్రీస్వయంబు, శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రారంభం అయిన మహాశివరాత్రి వేడుకల్లో కోదాడ శాసనసభ్యుడు నలమాద పద్మావతిరెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో అభిషేకాలు ప్రారంభించారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రారంభించారు. ఆలయ చైర్మన్ శంబిరెడ్డి ఆలయ మర్యాదలతో పద్మావతిరెడ్డిని ఘనంగా సత్కరించారు. టీటీడీ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. జాతీయ స్థాయి ఎద్దులపోటీని ఆమె ప్రారంభించారు. ఈ నెల 12 వరకు ఈ పోటీలు నిర్వహిస్తారు. ఐదు రోజుల పాటు వేడుకలను నిర్వహించేందుకు నిర్వహకులు తగిన ఏర్పాట్లను చేశారు. ఏర్పాట్లను సమీక్షించిన అనంతరం పద్మావతిరెడ్డి అధికారులను అభినందించారు. అయ్యప్పస్వామి దేవాలయ సమీపంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ విశ్రాంతి భవనాన్ని ఆమె ప్రారంభించారు.



ఆలయంలో శివలింగానికి ప్రత్యేక అభిషేక పూజలతో ఉత్సవాలను ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల నుండి ప్రజలు తరలి వచ్చారు. మహన్యాపపూర్వత రుద్రాభిషేకాలతో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఔపోసన, లింగోద్భవ, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, మంత్రపుష్పపూజలు నిర్వహించగా పద్మావతిరెడ్డి పూజల్లో పాల్గొని భగవంతుడి కృపకు పాత్రులయ్యారు. సూర్యాపేట మండలం పిల్లలమర్రి దేవాలయంలో మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్‌రెడ్డి, మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని అభిషేకాల్లో పాల్గొన్నారు. సూర్యాపేట శ్రీసంతోషిమాత దేవాలయంలో సర్వోతమరెడ్డి, బేనారెడ్డి తదితరులు మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శివరామకృష్ణశర్మ, వంశీకృష్ణశర్మ ప్రత్యేక పూజలు అభిషేకాలు చేపట్టారు. పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పరమశివుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా అభిషేకాలు, అత్యంత భక్తి పారవశ్యంతో చేపట్టారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహాస్వామి, నార్కట్‌పల్లి చెరువుపల్లి ఆలయం, మిర్యాలగూడెం, నల్లగొండ, కోదాడ, హుజూర్‌నగర్, తదితర నియోజకవర్గాల్లోని





శివాలయాల్లో వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

# ప్రత్యేక అధికారులకు దక్కని చెక్ పవర్

మొదటి పేజీ తరువాయి

ఇది ఇలా ఉండగా ఒకవైపు నిధుల దారి మళ్ళింపులు, మరోవైపు ఉన్న నిధులను కనీసం సిబ్బందికి వేతనాలు చెల్లించడానికి ప్రత్యేక అధికారులకు చెక్ పవర్ ఇవ్వకపోవడంతో గ్రామాల్లో గందరగోల పరిస్థితులు తలెత్తుతున్నాయి. గత సంవత్సరం ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఎస్ఎఫ్‌సి గ్రాంట్ కింద విడుదలైన నిధులను ఖర్చు చేయనందునే సదరు గ్రామపంచాయతీల్లో నిధులను ప్రభుత్వం లాగేస్తున్నదని పేరు వెల్లడించడానికి కొంతమంది అధికారులు ప్రభాతవార్తతో వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా సర్పంచ్‌ల పదవి ముగిసినందున గ్రామాల్లో ప్రత్యేక అధికారులుగా ఫిబ్రవరి 2న పదవీ బాధ్యతలు చేపట్టినప్పటికీ చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించే అధికారాన్ని నేటికి కల్పించకపోవడంతో గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టిన మాజీ సర్పంచులు బిల్లుల కోసం చెప్పులు అరిగేలా ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగాల్సిన దుస్థితి నెలకొన్న కనికరం చూపే నాథుడే కరువయ్యారని, పలు గ్రామాల మాజీ సర్పంచులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు సైతం కనీసం గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించలేని దుస్థితి గ్రామాల్లో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. పదవి బాధ్యతలు స్వీకరించిన అధికారులకు ఖజానా నుండి బిల్లులు చెల్లించే అధికారం కల్పించకపోవడం ఒక ఎత్తు అయితే ఖజానాలో నిల్వ ఉన్న నిధులు ఖర్చు చేయడం లేదంటూ కొన్ని గ్రామాల నిధులను ఏకంగా గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వ ఖజానాకు దారి మళ్ళి ఇస్తున్నారన్న విషయం వెలుగులోకి వస్తుండడంతో అప్పు, సప్పు చేసి వివిధ అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచులు తమ బిల్లులు ఎలా ఎప్పుడు తీసుకోవాలో, చేసిన అప్పులు ఎలా తీర్చాకోవలో తెలియక తీవ్ర గందరగోళం పరిస్థితుల మధ్య మాజీ ప్రజాప్రతినిధులు కొట్టుమిట్టాడుతున్నారు. వాస్తవంగా యాదాద్రి జిల్లాలో 17 మండలాల పరిధిలో 421 గ్రామపంచచాయతీలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ప్రధానంగా గుండాల మండలంలో ఐదు గ్రామ పంచాయతీల సంబంధించిన ఎస్ఎఫ్‌సి గ్రాంట్ నిధులను దారి మళ్లించే కార్యక్రమానికి తెరవ వెనక జరుగుతున్నట్లు సమాచారం. ప్రభుత్వ ఒకవైపు గ్రామీణ ప్రాంతాల్లోని పల్లె సీమల అభివృద్ధి భరోసా కల్పిస్తూనే మరోవైపు గ్రామపంచాయతీలకు విడుదలైన నిధులను వివిధ కుంటి సాకులు చూపుతూ గుట్టుచప్పుడుగా వచ్చిన నిధులు వచ్చినట్లే తిరిగి ప్రభుత్వ ఖజానాకు దారిమళ్లిస్తున్న సంఘటన వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పలు గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే సరి అయిన సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కాగా కొన్ని గ్రామాల్లో మాజీ సర్పంచులు పూస్తే, పొగులు తాకట్టు పెట్టి దొరికిన చోట అప్పు, సప్పులు చేసి గ్రామపంచాయతీలో సీసీ రోడ్లు, మురుగునీటి కాలువలు, గ్రామపంచాయతీ నిర్మాణాలు చేపట్టి అప్పుల సుడిగుండంలో కొట్టుమిట్లాడుతున్న తరుణంలో వారికి చేయూతనివ్వాల్సిన అధికారులే అనేక సాంకేతిక కారణాలు చూపుతూ ఉన్న నిధులనే ఏకంగా ప్రభుత్వ ఖజానాకు గుట్టుచప్పుడు కాకుండా దారి మళ్ళిస్తున్న సంఘటనలు మాజీ ప్రతినిధులను కలవరపెడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పదవి బాధ్యతలు ముగిసేనాటికి ఏ గ్రామాల్లో ఏమేమి అభివృద్ధి పనులు చేపట్టారో తక్షణమే గుర్తించి బకాయి బిల్లులను చెల్లించేందుకు ఏ మేరకు నిధులు విడుదల చేసి వారిని అక్కున చేర్చుకుంటారో వేచి చూడాల్సిందే. గ్రామాల్లో ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులకు డ్రాయింగ్ పవర్స్ ఇవ్వకుండానే వచ్చిన నిధులు దారి మళ్లిస్తే ఇప్పటికే పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు సమాధానం చెప్పలేక ఒకవైపు, గ్రామాల్లో నెలకొనే నీటి ఎద్దడికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడానికి అడుగులు ఎలా ముందుకు వేయాలో తెలియక అయోమయ పరిస్థితి గ్రామాల్లో నెలకొన్నాయి.

# ఈ నెల 11వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలకు భద్రాద్రిలో శ్రీకారం

మొదటి పేజీ తరువాయి

ముషంపల్లి డబల్ రోడ్డుకు 100 కోట్ల రూపాయలతో ఇప్పటికే కేటాయించామతి, యువతకు ఉపాది కల్పనలో భాగంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 6000 మంది విద్యార్థులతో జాబ్ మేళా నిర్వహిద్దామన్నారు. రాబోయే రెండు నెలల్లో మరొక జాబ్ మేళా నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ని ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఎస్ఎల్ బిసి కాల్వ లైనింగ్ పనులను చేస్తున్నామని, సొరంగ మార్గం పనులు పూర్తి చేయడాని నిధులను మంజూరు చేయించామని త్వరలోనే ఆ పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి తెలిపారు. నల్లగొండ పట్టణంలోని ప్రతిక్ రెడ్డి జూనియర్ కళాశాల వద్ద జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిరుపేదలకు సబ్సిడీ భోజన పథకం అన్న పూర్ణ క్యాంటీన్లను ప్రారంభించారు. హరే కృష్ణ మూమెంట్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిరుపేదలకు సబ్సిడీ భోజన పథకాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు. మునుగోడు మండల కేంద్రంలో నాలుగు మూలల రహదారి వెడల్పు పెంచుతూ డివైడర్ సెంట్రింగ్ లైటింగ్ ఫుట్ పాత్ ఏర్పాటు చేయుటకు నిధులు మంజూరు చేయించినందున ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపల్ రెడ్డికి మండల కేంద్రానికి చెందని నియోజకవర్గ హక్కుల సాధన సమితి నాయకులు కంచర్ల సందీప్ ఒక ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ మునుగోడులో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని అలాగే ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కాళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులోనే రెవెన్యూ డివిజన్ కార్యలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పునర్ ఆలోచన చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.



# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

– పూజలో పాల్గొన్న జానా సతీమణి సుమతి, మాజీ ఎమ్మెల్యే భగత్



**హాలియా, ప్రభాతవార్త. మార్చి 8:** మహాశివరాత్రిని పురస్కరించుకొని అనుముల మండలంలోని స్వయంభూ సోమేశ్వరస్వామి అలయంలో, హాలియాలోని శివాలయంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పోటేత్తారు. స్వామివారిని దర్శించుకొని నిర్వహించిన అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సతీమణి సుమతి పేరూరు శివాయలంలో స్వామివారిని దర్శించుకొని, టైం పాఠశాల వారు ఏర్పాటు చేసిన ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అదే విధంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్




స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, అలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణి, రిక్కల పెదవెంకట్‌రెడ్డి, రిక్కల వెంకట్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు యడవల్లి నాగరాజు, కుందారపు సైదులు, నామలింగయ్య, ప్రసాదం దాతలు మందా నర్సిరెడ్డి, మందా నరేందర్‌రెడ్డి, యడవల్లి రాంబాబు, పసుల రవి, రామలింగయ్య, శోభన్‌బాబు, శ్రీను, కొండలు, రిక్కల రామకృష్ణరెడ్డి, పోషం శ్రీనివాస్‌గౌడ్, పసుల పిచ్చయ్య, షేక్ నిరంజన్, గోపనబోయిన సైదయ్య, యడవల్లి మహేష్, పసుల శేఖర్, శంకర్, జానపాటి సునీల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు మానవాళి వెలుగులు : ఎంపీపీ సుమతిపురుషోత్తం

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 8:**



మహిళలు మానవాళి వెలుగులని అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం అన్నారు. శుక్రవారం అనుముల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అనుముల మండల ఎంపీపీ సుమతి, హెల్త్ అసిస్టెంట్ గీతలను పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు మందా సైదులురావ ుగౌతమ్ అధ్వర్యంలో, హాలియా పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందని హాలియా సీఐ జనార్ధన్‌గౌడ్, ఎస్.ఐ. సతీష్‌రెడ్డి, పోలీస్ సిబ్బందిలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో అధునిక యుగంలో వమిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకొని అగ్రభాగాన నిలుస్తున్నారని ఇది ఎంతో శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారులు అవుల పురుషోత్తంయాదవ్, ఎమ్ఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు గార్లపాటి ప్రసాద్, షేక్ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ దేవరకొండ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి

*గుర్రంపోడ్, మార్చి08, ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేంద్రంలో నల్లగొండ దేవరకొండ రోడ్డు పీరియాడిక్ రెన్యువల్ పనులకు రోడ్డు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యే జైవీర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలోనే ముఖ్యమంత్రి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తారని, జాగ ఉన్నవారికి మొదటి విడతలో ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. మలి విడతలో జాగలు ఇచ్చి ఇండ్లు మంజూరు చేస్తామని ఆయన పేర్కొన్నారు. నల్లగొండ ఎంపిగా కుందూరు రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రాజేశ్వర్ రెడ్డి, ఇఇ ఖాజన్‌గౌడ్, ఏఈ గణేష్ కుమార్, ఏఈఈ అనిత, జిల్లా నాయకులు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పిటిసి



గాలిరవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు తగుల్ల సర్వయ్య, మాజీ ఎంపిపి చలమల్ల జగదీశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి కుప్పరాములు, వర్కింగ్ ప్రసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు జాల సత్తయ్య, యూత్ అధ్యక్షులు కమతం జగదీష్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న, ఓబిసి అధ్యక్షులు కొత్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన సాగర్ మాత తిరునాళ్ళు

*హాలియా, మార్చి 08, ప్రభాతవార్త:*





నాగార్జునసాగర్ విజయపురి సౌత్‌లోని సాగర్‌మాత పుణ్యక్షేత్రం తిరునాళ్ల సందర్భంగా శుక్రవారం ఇరు రాష్ట్రాలకు చెందిన భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా సాగర్ మాత పుణ్యక్షేత్రం డాక్టర్ గురుశ్రీ పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ మాట్లాడుతూ ఉదయం 5 గంటలకు దివ్యబలిపూజ గురు శ్రీ చిన్నబత్తిని కిరణ్ కుమార్ ప్రారంభమై భక్తులకు ఆహ్వానం జపమాల దివ్యసత్ ప్రసాద ఆరాధన, వాక్య పరిచర్య, అన్నదాన కార్యక్రమం స్వస్థత ప్రార్థన, కోలాట ప్రదర్శన, రాత్రి 8 గంటలకు సాంస్కృతి కార్యక్రమంలో భాగంగా సాగర్ మాత సహాయమాత బుర్రకథ, రాత్రి 9గంటలకు ధనవంతుడు బీద లాజరు బైబిల్ నాటకం నిర్వహించబడతాయని తెలిపారు.

# బెల్టు షాపులను నివారించేంత వరకు విశ్రమించబోవద్దు

– అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మహిళలకు పిలుపు





*చౌటుప్పల్, మార్చి 8 ప్రభాతవార్త*

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సాక్షిగా బెల్టు షాపులను నివారించేంత వరకు విశ్రమించబోమని మహిళలు కన్నెర్ర జేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్థానిక మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన శుక్రవారం ఒక పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు తరలి వచ్చి ప్లే కార్డులను ధరించి బెల్టు షాపులను నివారిస్తామని నినాదించారు. ప్రతిజ్ఞ చేశారు. దిక్కులు పిక్కటిల్లేలా బెల్టు షాపులను నివారిద్దం.. కుటుంబాలను కాపాడుకుందాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బెల్టు షాపుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడి రాజగోపాల్‌రెడ్డి ఇచ్చిన పిలుపుతో మునుగోడు బెల్టు షాపులు నివారిస్తూ పుణితం అవుతుందన్నారు. ఒక్క రాజగోపాల్‌రెడ్డి పిలుపేతో బెల్టు షాపు నిర్వాహకులు తట్ట బుట్ట సదురు కుని చిత్తగించారన్నారు. ఇది మూమ్మాటికి మహిళల విజయ మన్నారు. ఆర్థిక స్వాలంభనతో మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ముందుకు సాగాలన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమి లేదన్నారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ హరిక్రిష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, ఉప వైద్యాధికారి డా॥యశోద, కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కామిశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, సందగళ్ల విజయ సతీష్, బత్తుల రాజ్యలక్ష్మి స్వామి, కొయ్యడ సైదులుగౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, వివిధ రంగాలకు చెందిన మహిళలు ఉజ్జిని మంజుల, బార్గవి, కవిత, శోభారాణి, ఆర్‌పిలు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, పారిశుద్య విభాగపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**హాలియా,మార్చి 08,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని నాగార్జునసాగర్ జలాశయం మధ్యలో ఏలేశ్వరం కొండపై వేంచేసి ఉన్న ఏలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు శుక్రవారం ఉదయం నుండి ఘనంగా నిర్వహిస్తున్నారు. అక్కడికి వెళ్ళడానికి తెలంగాణ పర్యాటక శాఖ శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక లాంచీలు ఏలేశ్వరం కొండకు లాంచీలు నడిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నాగార్జునసాగర్ పరిధిలో కృష్ణానది జలాశయం మధ్యలో ఉన్న ఏలేశ్వరం కొండకు భక్తులు పోటెత్తారు. ప్రతి ఏటా మహాశివరాత్రి ఒక్కరోజు మాత్రమే ఏలేశ్వరం గట్టుకు లాంచీలు నడుపుతారు. ప్రతి ఏటా మహాశివరాత్రి ఒక్కరోజు మాత్రమే ఏలేశ్వరం గట్టుకు లాంచీలు నడుపుతారు. దీంతో తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఏలేశ్వరం గట్టుకు వెళ్ళే భక్తుల సౌకర్యార్థం లాంచీ స్టేషన్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాగర్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో లాంచీ స్టేషన్ వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. లాంచీ స్టేషన్ వద్ద సాగర్ పోలీసులు, ఏలేశ్వరం గట్టు వద్ద దేవరకొండ పోలీసుల ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టారు.



# పార్టీని తప్పుదోవ పట్టిస్తే కఠిన చర్యలు తప్పవు

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 8 ప్రభాతవార్త*

క్రమశిక్షణ కలిగిన పార్టీని తప్పుదోవ పట్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్ అన్నారు. శుక్రవారం నారాయణపురంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 4న మండల కమిటీ నూతన కమిటీని అందరి అభిప్రాయం మేరకు సుర్వి రాజుగౌడ్‌ను నియమించారని, పార్టీని, ప్రజలను, మీడియాను తప్పుదోవ పట్టించే విధంగా ఆత్కూరి రాములు వ్యవహారించారని అతడిపై జిల్లా కమిటీకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లాంటి క్రమశిక్షణతో పార్టీ కోసం పాటుపడాలన్నారు. సరైన సమయంలో సముచిత స్థానం పార్టీ కల్పిస్తుందన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, తంగళ్ల సత్తయ్య, వంగరి రఘు, దాసోజు వెంకటాచారి, కుకుడాల మహేందర్‌రెడ్డి, జక్కర్తి భిక్షం, బండమీది కిరణ్, గొల్లూరి యాదగిరి, కొర్ర శంకర్ తదితరులున్నారు.



# దేశంలో కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరం

-దేశానికి గాంధీ కుటుంబ త్యాగం మరువలేము

-సమాచార హక్కు చట్టం నిర్వీర్యం చేసే వారిపై ఉద్యమిద్దాం

కోదాడ రూరల్,(ప్రభాతవార్త):

రాబోయే లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చారిత్రాత్మక అవసరమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో సోనియా గాంధీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, గృహహింస చట్టం, పోక్సో చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. కానీ నేటి పాలకులు ఆ చట్టాలను తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు చిన్నచూపు చూస్తున్నాయని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల గొంతు వినిపించకుండా, నియంత్రిత పోకడలకు పోవడం ప్రజాస్వామ్యానికి మంచి కాదన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ప్రస్తుతం జరుగుతున్న ఆగడాలను అరికట్టేందుకు ఓటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన



అన్నారు. సమాచార హక్కు కమిషన్‌లో ఎనిమిది మంది సభ్యులను నియమించేందుకు అప్పటి మంత్రులు జానారెడ్డి, ప్రస్తుత మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, రాజగోపాల్ రెడ్డి తదితరులు కలిసి అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డిని ఒప్పించారని, వారికి సమాచార హక్కు కమిషన్ తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రస్తుత ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే కోదాడలో సమాచార హక్కు చట్టంపై భారీ స్థాయిలో సభను నిర్వహించి ఆ సభకు జిల్లా మంత్రులలో, పాటు స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఆహ్వానిస్తామని ఆయన తెలిపారు.

# వెబ్‌సైట్‌లో 10వ తరగతి విద్యార్థుల హాల్‌టిక్కెట్లు

నడిగూడెం,మార్చి08, (ప్రభాతవార్త :

10వ తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 18 నుంచి నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థుల హాల్ టిక్కెట్లను ఎస్ఎస్‌సీ బోర్డు వెబ్‌సైట్‌లో అధికారులు అందుబాటులో ఉంచారు. గురువారం ఆయా పాఠశాలలకు హాల్ టిక్కెట్లను అందజేశారు. ఎస్ఎస్‌సీ బోర్డు నుంచి హాల్ టిక్కెట్లను ఆయా మండల విద్యాశాఖాధికారుల ద్వారా పాఠశాలలకు పంపారు. సెట్ 1 ప్రశ్నాపత్రం బండిల్స్ కూడా పోలీసు స్టేషన్‌లకు చేరాయి. ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌లు, ప్రశ్నాపత్రాల బండిల్స్‌ను పోలీసు స్టేషన్‌లో భద్రపరిచారు. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 02 వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 9.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. కాంపోజిట్ కోర్సు పరీక్ష మాత్రం ఉదయం 9.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12.50 నిమిషాల వరకు నిర్వహిస్తారు. సైన్స్ సబ్జెక్ట్ పరీక్షలు రెండు విభాగాలుగానిర్వహించాలని ఆదేశించారు. పార్ట్ 1 ఫిజికల్ సైన్స్, పార్ట్ 2 బయోసైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 11.30 నిమిషాల వరకు రెండు రోజులు నిర్వహిస్తారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు. హాల్‌టికెట్లను బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. విద్యార్థులు పాఠశాలల నుంచి, వెబ్‌సైట్ నుంచి కూడా హాల్ టిక్కెట్లను పొందవచ్చు. హాల్‌టిక్కెట్‌లలో తప్పులు ఉంటే సరిచేస్తామని ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు స్పష్టత ఇచ్చారు. పంపిన హాల్‌టిక్కెట్లను సరిచూసుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల 14న ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్షలు పూర్తి అవుతాయి. 18 నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయాన్ని దర్శించుకున్న ఏడిఎంఎస్ టీం

మునగాల (ప్రభాతవార్త):

మహాశివరాత్రి సందర్భంగా తాడ్వాయి గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయాన్ని ఏడిఎంఎస్ మార్కెటింగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ కంటు రామకృష్ణ, మునగాల ఎడిఎంఎస్ ఆదిత్య షోరూం ప్రొప్రైటర్ అన్నం బుచ్చి రెడ్డి, ఏడిఎంఎస్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లీడర్స్ కోల ఆంజనేయులు, తాడ్వాయి గ్రామంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి కింటా బియ్యాన్ని సమర్పించారు. అన్నదానంలో పాల్గొని అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా వీరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, లచ్చిమల శ్రీనివాస్, భూక్య వెంకన్న, దారావత్ వెంకన్న, రాయల సతీష్, దేవాలయ సేవా సమితి సభ్యులు పిచ్చయ్య,



శోభన్‌బాబు, అంబేద్కర్ యూత్ సభ్యులు కోట సుమంత్, కోట మన్మధుడు, కోట ఆంజనేయులు, ఆలేటి మహేష్, జ్యోతిబాసు వెంకటేశ్వర్లు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

చిలుకూరు, (ప్రభాతవార్త :



చిలుకూరు మండలంలోని వివిధ గ్రామాలలో మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాల వద్ద వేకువజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోరిన కోరికలు తీర్చాలని ప్రత్యేక పూజలు చేశారు. బేతవోలు గ్రామంలో పార్వతి శ్యామలాంబ సహిత రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి దివ్య రథోత్సవాన్ని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేశారు.

## -కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు

**అనంతగిరి ప్రభాతవార్త:** మహాశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలు కలిగి ఉండాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. శుక్రవారం మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని అనంతగిరి గ్రామంలోని శివాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గింజుపల్లి రమేష్, జర్నలిస్ట్ కొలిచలం శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.



కోదాడ వార్త



## మండలంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

నడిగూడెం,మార్చి08, (ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి శివాలయాలను సందర్శించారు. అభిషేకాల్లో పాల్గొని పరమేశ్వరుడి కృపకు పాత్రులయ్యారు. శివపార్వతుల కళ్యాణాన్ని కన్నులవిందుగా తిలకించారు. నడిగూడెం శ్రీఆంజనేయస్వామి దేవాలయం రత్నవరం, తెల్లబెల్లి, రామాపురం, శ్రీరంగాపురం, సిరిపురం, వల్లాపురం, తదితర గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు. ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. ఓం నమఃశివాయః మంత్రాన్ని జపిస్తూ అభిషేకాల్లో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. జాగరణ చేశారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి. బాలకోటేశ్వరి, రత్నవరం శ్రీకోదండ రామస్వామి, హరిహర క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు పెద్ద ఎత్తున చేపట్టారు. అన్నదానం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

## రుణమాఫీ అమలు చేయాలి

నడిగూడెం,మార్చి08, (ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సీపీఐఎం, రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు మాసాలు అవుతున్నప్పటికి రుణమాఫీ అమలు చేయడంలో జాప్యం చేస్తుందన్నారు. రైతు బంధు పథకం కింద మూడెకరాలు భూమి కలిగిన వారికి మాత్రమే రైతు బంధు పైకాన్ని ఖాతాల్లో జమ చేశారని అన్నారు. ఎండిపోయిన వరి పైర్లను అంచనా వేసి ఎకరాకు రూ.20వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

## 15 నుంచి ఒంటిపూట బడులు

నడిగూడెం,మార్చి08, (ప్రభాతవార్త :

రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈ నెల 15 నుండి ఒంటిపూట బడులు నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలు అన్ని 15 నుంచి ఒంటి పూట బడులు తప్పనిసరిగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. 12.30 తరువాత విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందజేయాలని ఆదేశించారు. 10వ తరగతి పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో ఒంటి పూట బడులను మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశించింది. ఈ మేరకు ఆయా మండల విద్యాశాఖాధికారులు ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

## మహాత్మా గాంధీ రోడ్డుగా ఏర్పాటు చేయాలంటూ ఎమ్మెల్యేకు వినతి

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** కోదాడ పట్టణంలోకి ప్రవేశించే పాత జాతీయ రహదారికి మహాత్మా గాంధీ రోడ్డుగా నామకరణం చేయాలంటూ సత్యమేవ జయతే సేవా సమితి అధ్యక్షులు నాదెళ్ల బాలకృష్ణ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి శుక్రవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఛైర్ పర్సన్ సామినేని ప్రమీలకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.



# ఘనంగా మహా శివరాత్రి పర్వదిన వేడుకలు

*చౌటుప్పల్, మార్చి 8 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండల వ్యాప_ంగా మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం భక్తులతో ఆలయాలన్నీ పోటెత్తాయి. గ్రామ గ్రామాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు చేశారు. ఇంటిల్లి పాదిగా ఆలయాలకు చేరుకుని పూజలు జరిపారు. శివ పార్వతుల కళ్యాణోత్సవాలు నిర్వహించారు. స్థానిక శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో 50వ మహా శివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు జరిపారు. భక్తి శ్రద్దలతో అభిషేకాలు, గణపతిపూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి స్థానిక గాంధీ పార్కులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉప్పల కృష్ణ నివాసం నుంచి అమ్మవారి అలంకరణ, స్వామి వారి అలంకరణ అనంతరం ఎదుర్కోళ్లను నిర్వహించి వేలాది మంది భక్తజనుల జయజయ ధ్వనులు, వేద పండితుల మంత్రోత్సవాల మద్య ఉప్పల వెంకయ్యగుప్తా-వెంకటమ్మ దంపతుల కుమారులు ఉప్పల కృష్ణ-కుసుమ, అశోక్‌కుమార్-పద్మలు కళ్యాణం కడు



కమనీయంగా నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, ప్రతినిధులు కాంశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, గుర్రం వెంకటేశం, తూర్పాటి నర్సింహా, పోలోజు శ్రీలత శ్రీనివాసచారిలు పాల్గొనగా, ఆలయ ప్రధాన పూజారి పెద్ది సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు కళ్యాణం నిర్వహించారు. ఆలయంలో ఉపవాస దీక్షలు ఉన్న భక్తులు సైతం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉపవాస దీక్షలను విరమించారు.

## ఆఫ్కాట్ ఛేదించిన గురుకుల విద్యార్థులు

*బీబీనగర్, మార్చి 8 ప్రభాతవార్త*

బీబీనగర్ సమీపంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా సైనిక శిక్షణ డిగ్రీ కళాశాల నుంచి ఏడుగురు విద్యార్థినీలు ఎయిర్ ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్టు-2024ను ఛేదించి, ప్రతిష్టాత్మకమైన కమీషన్డ్ ఆఫీసర్స్ కావడానికి అవకాశం ఉన్న సర్వీస్ సెలక్షన్ బోర్డుకు వెళ్లడానికి ఎంపికైనట్లు సంస్థ కార్యదర్శి సీతా లక్ష్మీ తెలిపారు. కళాశాల విద్యార్థినీలు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయాన్ని అందించిన డైరెక్టర్ రాఖీ చౌహాన్, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.

## శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

*బీబీనగర్, మార్చి 8 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలంలో మహా శివరాత్రి పర ్వదినాన పలు ఆలయాలు శివనాగ స్మరణతో మారుమోగాయి. మండల వ్యాప్తంగా ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని మహాదేవపురం, కొండ మడుగు, జైనపల్లి, చిన్నరావులపల్లి, గూడూరు, వెంకిర్యాల, మక్త అనంతారం, రాఘవాపురం, రహీంఖాన్‌గూడ తదితర గ్రామాల్లో ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున శివాలయాలు చేరుకుని రుద్రాభిషేకాలు నిర్వహించి త్రప్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తమ ఉపవాస దీక్షలతో ఆలయాలు చేరుకుని భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో శివపార్వతుల కల్యాణ మహోత్సవాలను నిర్వహించారు. సాయంత్రం భక్తులు తమ ఉపవాస దీక్షలను విడి ఆలయాల్లో జాగరణ నిర్వహించారు.

## శ్రీవాయులింగేశ్వర స్వామికి అభిషేకం

*అనంతగిరి ప్రభాతవార్త:*



శుక్రవారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ వాయులింగేశ్వర స్వామివారికి తెల్లవారుజాము నుండి భక్తులు స్వయంగా అభిషేకము చేశారు. పూజలు అభిషేకలతో ఆలయ ప్రాంగణంలో భక్తి భావం వెల్లి విరిసింది. పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు, దేగ కొండయ్య, వెంపటి వెంకటేశ్వర్‌రావు, ఈదుల కృష్ణయ్య, ముత్తినేని కోటేశ్వర్‌రావు, సంగబోయిన అంతయ్య, కక్కిరేణి ప్రభాకర్, ఈదుల యాదగిరి, గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్, వై.కుమార్, వై.రవి, కే.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మునగాల చెరువు గట్ట శివాలయంలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు

*మునగాల ప్రభాతవార్త:*



మునగాల మండల కేంద్రంలో నెలకొన్న చెరువు గట్టు శివాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా జరిగాయి. ఉదయం 4 గంటల నుంచే భక్తులు స్వామివారి అభిషేకంలో పాల్గొన్నారు. భక్తుల శివ నమ్మ స్మరణ మధ్య, గ్రామ పురోహితులు వారణాసి బుచ్చిరామయ్య, కళ్యాణ్ శర్మ, కిషోర్ శర్మ, హరికిరణ్ శర్మల వేద మంత్రోచ్చరణ మధ్య, శ్రీ పార్వతి గంగాధర స్వాముల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. సుమారు 5వేల మంది భక్తులు దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయ కమిటీ భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేసింది. ఈ కార్యక్రమంలో మండల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొనానరు. సాయంకాలం స్థానిక ఎమ్మెల్యే పద్మాతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## కన్నుల పండుగగా ఉమామహేశ్వర కల్యాణ మహోత్సవం

### కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

### పత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

**బీబీనగర్, మార్చి 8 ప్రభాతవార్త:** బీబీనగర్ మండలం మహాదేవపురంలోని శివాలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకని నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉమామహేశ్వర కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవాలకు జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు. అంతకుముందు శివలింగానికి రుద్రాభిషేకాలు నిర్వహించారు. వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిఐ ప్రభాకర్‌రెడ్డి ఆలయంలో త్రప్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ మహోత్సవ సందర్భంగా జమీలాపేట గ్రామానికి చెందిన వంగేటి స్వప్న జయపాల్‌రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి మొక్కుబడి సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల



రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, ఉత్సవ కమిటీ చైర్మన్ ప్రభా కర్, మాజీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఆలయ మేనేజర్ రుద్ర వెంకటేశం, మాజీ సర్పంచు దేవరకొండ వేణుగోపాల్, ఉత్సవ కమిటీ ప్రతి నిధులు కందడి రమణమ్మ బాల్‌రెడ్డి, కవాడపు శివారెడ్డి, టిజి.జశ్వంత్ సింగ్, దండం రవీందర్, గాండ్ల నగేష్, మునిగళ్ల కొండల్, శృంగారం శ్రీమన్నారా యణచార్యులు, నాయకులు ఆకుల ప్రభాకర్, మూలస్వామి, కందాడి భూపాల్‌రెడ్డి తదితరులున్నారు.

## బిసిలు సంఘటితం అయితేనే చట్ట సభల్లో బిసి వాటా సాధిస్తాం

*బీబీనగర్, మార్చి 8 ప్రభాతవార్త*



చట్ట సభల్లో బిసి వాటా సాధించాలంటే బిసిలు సంఘటితంగా పోరాటాలు చేయాలని బిసి సంఘం రాష్ట్ర నాయకులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అన్నారు. పండుగ సాయన్న స్మృతి స్థలం మిరగోనిపల్లి నుంచి సర్దార్ పాపన్న కిలా షాపూర్ వరకు 364 కిలో మీటర్లు సాగుతున్న మహా పాదయాత్ర శుక్రవారం ఘట్కేసార్ నుంచి బోనగిరి వరకు సాగుతున్న పాదయాత్ర కొండమడుగు చౌరస్తాలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా బిసిలు సంఘటితం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పాదయాత్రకు భోజన వసతి జల్లి అంజయ్య పటేల్, సంకూరి నాగరాజు పటేల్, మన్నె సంజీవ పటేల్, సుదర్శన్ యాదవ్‌లు స్వాగతం పలికారు. పాదయాత్రలో తెలంగాణ హిందూ బిసి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ పటేల్, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్, జాతీయ జెఏసి అధ్యక్షులు పర్వతం సతీష్, తెప్ప అరుణ, వనజ, వెలుగు వనిత, సింగారపు అరుణ, విమల, చాపర్తి కుమార్, సూరారపు రమా, సాయిరాం తదితరులున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

*చిలుకూరు, ప్రభాతవార్త :*



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ మనోధైర్యంతో ముందుకు సాగాలని సూర్యా పేట జిల్లా మున్సిపల్ చైర్మన్ పేరుమళ్ళ అన్నపూర్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ్భంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు శుక్రవారం ఆమెకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మహిళా ప్రజాప్రతినిధిగా ఉంటూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న చైర్‌పర్సన్‌ను సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు కొల్లూరి ఈదయ్యబాబు, జిల్లా నాయకుడు వడ్డెపల్లి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలరింపజేసిన ద్వాదశ జ్యోతిర్లింగాల చిత్ర ప్రదర్శన

*చౌటుప్పల్, మార్చి 8 ప్రభాతవార్త*



మహా శివరాత్రిని పురస్కరించుకుని స్థానిక సీతారామచంద్ర స్వామి దేవాలయం సమీపంలో బ్రహ్మకుమారీస్ చౌటుప్పల్ గీతా పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు ద్వాదశ జ్యోతిర్లింగాల చిత్ర ప్రదర్శన ఆకట్టుకుంది. చిత్ర ప్రదర్శనలో జ్యోతిర్లింగాల చరిత్రను తిలకించి భక్తులకు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ చౌటుప్పల్ సేవా కేంద్రం నిర్వాహకులు బికె.స్వర్ణలత తదితరలున్నారు.

# శివ నామస్మరణలతో మోరుమోగిన ఆలయాలు



**కట్టంగూర్, మార్చి 8 ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల వ్యాప్తంగా ఆలయాలు భక్తులతో, శివనామస్మరణలతో కిక్కిరిశాయి. తెల్లవారు జామునుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ఓం నమశ్శి వాయ అంటూ స్వామిని కొలుస్తూ అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీసాయిమణికంఠ ఆలయం, శివాంజనేయ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, ఉమానాగలింగేశ్వరస్వామి ఆలయాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించారు. మండలకేంద్రంలోని శ్రీశివాంజనేయ స్వామి ఆలయంలో రాత్రి శ్రీశివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అదేవిధంగా మండలకేంద్రంలోని ఉమానాగలింగేశ్వరస్వామి ఆలయంలో జరిగిన పూజల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి 2 మాద యాదగిరి,పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ,మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, విద్యాకమిటీ మాజీ చైర్మన్ గుండు పరమేష్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ యర్కల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ ఆలయాల్లో జరిగిన పూజల్లో ఆలయ పూజారులు కొటారు సత్యనారాయణశర్మ, రామడుగు శ్రీనివాస్‌శర్మ, రామడుగు అశ్విన్‌శర్మ, పెండ్యాల శివప్రసాద్‌శర్మ, నర్సింగోజు బిక్షమాచారి పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**కట్టంగూర్,మార్చి 8, ప్రభాతవార్త**

పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూరులో శుక్రవారం సెలవు రోజు అయినప్పటికీ యధావిధిగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నందున వార్షిక పరీక్షలకు మరో పది రోజులు మాత్రమే సమయం ఉన్నందున సెలవు రోజుల్లో కూడా 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు అంబటి అంజయ్య తెలిపారు.విద్యార్థులు ఈ ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, సబ్జెక్ట్ పరంగా విద్యార్థులకు



ఉన్న సందేహాలను ఈ శిక్షణ తరగతులలోఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు,100% ఫలితాలు సాధించడానికి ఈప్రత్యేక శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.ఏ.గఫూర్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు

### ....బిచ్చమెత్తుకుంటున్న బాల్యం



**చండూరు రూరల్,8మార్చి,ప్రభాతవార్త** : భావి భారత బాలల బాల్యం నేడే వీధుల్లో బిచ్చమెత్తుకుంటుంది.కుడుపునింపుకోవడానికి నాలుగు మెతుకులకోసం వీధుల వెంట అడుక్కుంటుంది.తల్లితోబాటు తడబడుతూ జీవన సమరంలో బాధలు పడుతోంది.ఆడుకోవాల్సిన వయసులో పేదరికపు ఆటలకు బలి అవుతూ చదువకోవాల్సిన వయసులో ఆకలి తీర్చుకోవడానికి అల్లాడుతోంది.ఇది అంతర్జాతీయ మహిళా దినోత్సవంరోజున చండూరు మున్సిపాలిటీలో శుక్రవారం తల్లి తన కూతరితో భిక్షాటన చేస్తున్న దృశ్యం కలిచివేస్తుంది.షాపు తిరుగుతూ భిక్షాటన చేస్తున్నారు.ఇదేనా మహిళా సాధికారత... పాలకుల పథకాలు ఏమయ్యాయి.బజన చేసి బాకాలు ఊదడం, విద్యను అందిస్తున్నామన్న పథకాలు వీరి దరికి చేరవు.విద్య పేదల గుడిసెల్లోకి జొరబడని బంధూక అయ్యింది.వారి జీవితాన్ని చిందరవందర చేస్తూ బాలకార్మికులు,బిచ్చగాళ్లుగా మారుతున్నారు. కడుపు నింపుకోవడానికి కష్టాలు పడుతున్న ఆతల్లి బాధలు సన్మానాలు,ఆర్భాటాలు చేసుకునే పాలకులకు కనిపించవు. పిడికెడు మెతుకుల కోసం వీధులవెంట తిరుగుతూ అడుక్కుంటున్న ఇలాంటి వారిని పట్టించుకునే వారు కరువయ్యారు. నిలువ నీడ ఉండదు, కడుపునిండా తిండి ఉండదు.అసెంబ్లీ ,పార్లమెంటులో మైకులు దద్దరిల్లేలా అరిచే నాయకులకు ఇలాంటి వారి పట్టించుకునే తీరికెక్కడిది.ఇకనైనా పాలకులు విమర్శలు మాని ప్రజల కష్టాలను పట్టించుకోవాలని,వారి బాధలు అర్థం చేసుకోవాలని పలువురు ప్రముఖులు,విద్యావేత్తలు,ప్రజలు కోరుతున్నారు.

# శివరాత్రి ప్రాశస్త్యం,లింగోద్భవం

### ...పలు ఆలయాలో ప్రత్యేక పూజలు,అర్చనలు

**చండూరు రూరల్,8మార్చి,ప్రభాతవార్త :**



సకల చరాచర జగత్తుకు లయ కారకుడు ఆ పరమేశ్వరుడు,భక్తుల పాలిట పెన్నిధి భోళా శంకరుడు లింగోద్భవం చెందిన పవిత్ర దినమే ఈ మహా శివరాత్రి.శివ అన్న పదానికి మంగళకరం, శుభప్రదం అని అర్థం.మహాశివరాత్రిన లింగంగా ఆవిర్భవించిన రోజున ఉపవాసం జాగరణ చేయడం సనాతన సాంప్రదాయం.శివరాత్రి పర్వదినం నాడు ఉదయం స్నానాదులు పూర్తి చేసుకుని శివ దర్శనం చేసుకొని శివ నామస్మరణతో ఉపావాసం ఉండాలి.రాత్రి వేళలో శివలింగానికి పూజలు చేస్తూ జాగరణ చేయాల్సి ఉంటుంది.పూజా విధానం తెలియకపోయినా ఉప వాసం, జాగరణ, బిల్వార్చన,అభిషేకం వాటిలో పాల్గొంటే శివానుగ్రహం కలుగుతుందని పండి తులు చెబుతుంటారు.మహాశివరాత్రి సందర్భంగా చండూరు మండలంలో గల ఆలయాలలో శివ నామస్మరణతో భక్తులు అధిక సంఖ్యలో పూజలు నిర్వహించారు.చండూరు మున్సిపాలిటీలోగ మార్కండేశ్వరస్వామి ఆలయం,భవాని శంకర్ నగర్‌లో గల శివాలయంలో,సంతాన సుబ్ర మణేశ్వరస్వామి ఆలయాలతోపాటు మండల పరిధిలోగల తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు అత్యంత వైభవంగా పూజలు నిర్వహిచారు.

## మహిళలపై దాడులను అరికట్టాలి

**చౌటుప్పల్, మార్చి 8 ప్రభాతవార్త**

సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో సీనియర్ నాయకురాలు చిదుగుల్ల యాదమ్మను ఘనంగా సన్మానించారు. నాటి వీర నారుల స్ఫూర్తితో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, గుంటోజు శ్రీనివాసచారి, బొజ్జ బాలయ్య, బోయ ఆయదయ్య, మాడి స్వరూప, రాపోలు పద్మ, యాట బాలరాజు తదితరులున్నారు.

## మునుగోడు వార్త

## శివరామ ఆలయానికి పోటెత్తిన భక్తులు

**మునుగోడు, మార్చి 08, అర్బన్ ప్రభాతవార్త :-**



మహాశివరాత్రి పురస్కరించుకొని మునుగోడు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ శివరామ ఆలయములో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం వేకువ జాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి పోటెత్తారు. ఆలయ ములో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మండల కేంద్రానికి చెందిన పెరుమాల్ల ప్రమోద్ కుమార్ లావణ్య దంపతులు ఆలయాములో దేవతామూర్తుల పల్లకి ఆలయానికి బహు కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు సన్మానించారు. ఎంపీపీ కర్నాటి స్వామి, ఆలయ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి నరసింహ గౌడ్, పెరుమాల్ కృష్ణయ్య ఆలయ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకల్లో ..... నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్, మార్చి 08, ప్రభాతవార్త:-**



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శివా లయంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ శివరాత్రి రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు రాత్రి జాగరణ పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని పరివర్తనను కలిగిస్తాయని అన్నారు. లయకారకుడిగా అర్ధనారీశ్వరునిగా హిందువులు కొలిచే ఆ మహాదేవుని దీవెనలో అందరి జీవిజాలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దైద రవీందర్,బీసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కంచర్ల సందీప్



**మునుగోడు, మార్చి 08, అర్బన్ ప్రభాతవార్త** :-మునుగోడు మండల కేంద్రంలో నాలుగు మూలల రహదారి వెడల్పు పెంచుతూ డివైడర్ సెంట్రింగ్ లైటింగ్ ఫుట్ పాత్ ఏర్పాటు చేయుటకు నిధులు మంజూరు చేయించినందున ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపల్ రెడ్డికి మండల కేంద్రానికి చెందని నియోజకవర్గ హక్కుల సాధన సమితి నాయకులు కంచర్ల సందీప్ ఒక ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ మునుగోడులో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని అలాగే ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కాళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులోనే రెవెన్యూ డివిజన్ కార్యలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పునర్ ఆలోచన చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# వైభవంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

### శివనామ స్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు

చిట్యాల రూరల్, మార్చి 08, ప్రభాతవార్త:

ఓం నమ:శివాయ హరహర మహాదేవ, శంభోశంకర అంటూ శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సర్వశైవక్షేత్రాలు జనజాతరతో కళకళలాడాయి. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి వెలిమినేడు, చిన్నకాపర్తి, ఉరుమడ్ల నేరడ, పెద్దకాపర్తి గ్రామాల్లోని ఆలయాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జాగరణ దీక్షలో భాగంగా సంకీర్తనలు, భజనలు, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని వెలిమినేడు గ్రామంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని పురోహితుల మంత్రోచ్ఛరణలు, మేళతాళాల మధ్య అత్యంత వైభవోపేతంగా కన్నుల పండువగా నిర్వహించారు. వీక్షించిన భక్తులు తన్మయత్వం చెందారు. గ్రామ ప్రముఖులు, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. అలాగే



మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోనే శ్రీ పార్వతీ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో కొలువైన శ్రీ రామలింగేశ్వర స్వామిని ప్రధాన ఆలయం నుంచి డప్పుచప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా ఉత్సవ విగ్రహాలను గ్రామశివారులోని గుట్టవద్దకు తీసుకొని వెళ్ళారు. ఈ ఘట్టం శివరాత్రి ఉత్సవానికి అదనపు వైభవాన్ని కలిగిస్తుంది. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలలో ఉత్సవ కమిటి సభ్యులు స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

కేతేపల్లి, మార్చి 08,ప్రభాతవార్త:

మహాశివరాత్రి పండుగ నాడు కేతేపల్లి మండలంలోని శివాలయాలన్ని శివనామస్మరణతో మారుమోగాయి హిందువులకు అత్యంత ప్రాశస్తమైన మహాశివరాత్రి రోజున భక్తుల తెల్లవారు జామునుంచే శివాలయాలకు వెళ్ళి అభిషేకాలు, గోత్రనామ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకాలు మారేడు దళాలు, పూలు తదితర పూజా సామాగ్రితో అర్చనలు నిర్వహించారు. నిర్వాహకులు ఆలయాలన్నింటిని రంగులు సున్నాలు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ శంభులింగేశ్వర ఆలయంలో ఇనుపాములోని శ్రీ పచ్చల సోమేశ్వర స్వామి ఆలయంలో గుడివాడలోని శ్రీ పార్వతీ రాజేశ్వరస్వామి, చెరుకుపల్లిలోని స్వయంభు శ్రీశంభులింగేశ్వరస్వామి, భీమారం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర వీరబ్రహ్మేంద్ర స్వామి, ఉప్పుల పహాడ్‌లో గల శివాలయం కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల చైర్మన్లు, ధర్మకర్తలు,



పూజారులు భక్తులు పాల్గొన్నారు. మహిళలు ముఖ్యంగా యువకులు ఈ ఆలయాలకు విచ్చేసి శివయ్యను దర్శించుకోవడం విశేషం. ఆయా ఆలయాలలో శుక్రవారం రాత్రి లింగోద్భవ సమయంలో శివపార్వతుల కళ్యాణానికి నిర్వహకులు ఏర్పాట్లు చేశారు.

# అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి - ఎమ్మెల్యే వీరేశం



నార్కట్‌పల్లి, మార్చి 8 ప్రభాతవార్త

మహాశివుని కరుణాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆశీస్సులు అందరికీ కలగాలని నికరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో, నార్కట్‌పల్లి బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయాలలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి వేడుకలలో ఆయన సతీసమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు, అభిషేకములు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతీ ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని ఆయన అన్నారు.ప్రజలు భక్తి శ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కోరారు.మహాశివుని కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలనీ ప్రార్ధించారు.అంతకుముందు



రెండు ఆలయాలలో కూడా వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి గర్భాలయంలో ప్రత్యేక పూజార్చనలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి వేదాశీస్సులు అందించారు చెర్వుగట్టు ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ కుమార్,అర్చక బృందం, నార్కట్‌పల్లిలో ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్, అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ .ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి సర్పంచ్ నూతగాని కృష్ణ,నాయకులు గడుసు శశిధర్,నవీన్ రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి, మట్టిపల్లి శ్రీను, జెరిపోతుల భరత్, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, దూదిమెట్ల సత్తయ్య, వారాల రమేశ్, ఇడుకుళ్ళ సంపత్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ,రాధారపు భిక్షపతి, చందు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు

**నార్కట్‌పల్లి, మార్చి 8 ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కల్మకొలను శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయన స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు , నాయకులు ఆయనకు శుబాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అమ్మనబోలు ఎంపిటిసి కొంపల్లి సైదులు మాట్లాడుతూ అమ్మనబోలు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు ప్రక్రియ వేగవంతంగా జరిపించాలని కోరారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కావాటి పరశురాం, సోషల్ మీడియా కన్వీనర్ రావుల మహేశ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎల్క సురేష్, సీనియర్ నాయకులు గిన్నెల శివప్రసాద్ చారి, మండల నాయకులు మిడిదొడ్డి రాజు తదితరులు ఉన్నారు.




## శివనామస్మరణంతో మార్మోగిన శివాలయం

చిట్యాల, మార్చి 08, ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన్ని మున్సిపల్ కేంద్రంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో ఆ దేవదేవునికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి శివాలయంలో ఆ మహాశివుని రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ పూజారి దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యతంలో శివరాత్రి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల నాయకులు గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, జిట్టా చంద్రకాంత్, బోడ స్వామి, జిట్ట శేఖర్, గంటా శ్రీనివాస్‌రెడ్డి, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నకిరేకల్ నియోజకవర్గంలో పర్యటించిన డా. బూర నర్సయ్య గౌడ్

కేతేపల్లి, మార్చి 08, ప్రభాతవార్త:

బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డా. బూరనర్సయ్య గౌడ్ కేతేపల్లి



మండట పర్యటనలో భాగంగా చెరుకుపల్లి గ్రామానికి రావడం జరిగింది. వారు గ్రామంలోని పలు సమస్యలు గుర్తించి వాటిని నెరవేరుస్తారని హామీ ఇచ్చారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేతేపల్లి మండలం ప్రచారం నిమిత్తం కొండకింది గ్రామం మీదుగా వెళ్తుండగా రైతుకూలీలను చూసి ఆగి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేతేపల్లి మండలం బొప్పారం గ్రామం బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలతో కార్నర్ సమావేశంలో ప్రసంగిస్తూ నరేంద్రమోడీ చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు భువనగిరి పార్లమెంట్‌కి కేంద్ర ప్రభుత్వంచేసిన అభివృద్ధికి అందించిన నిధులు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా మరియు నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నకిరేకల్, మార్చి 08, అర్బన్ ప్రభాతవార్త :-

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలో మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండపల్లి శ్రీనివాస్ మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బండగొర్ల సుజాత తదితర మహిళలు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ పట్టివేత

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా కంచికచర్ల నుండి కోదాడకు ఇసుకను తరలిస్తున్న లారీని తొగర్రాయి గ్రామ శివారులో సబ్ స్టేషన్ వద్ద పట్టుబడి చేయడం జరిగింది. చందర్లపాడు మండలం రామన్నపేట గ్రామానికి చెందిన మర్రిబోయిన గోపి ఓనర్ కునుగుంట్ల సాంబశివరావుల పై కేసు నమోదు చేసినట్లు రూరల్ హెడ్ కానిస్టేబుల్ బీ.శ్రీనివాస్ తెలిపారు.




## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆత్మశుద్ధి

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**కట్టంగూర్, మార్చి 8, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని,పరివర్తనను కలిగిస్తాయని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే వీరేశం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని శ్రీఉమానాగ లింగేశ్వరస్వామి ఆలయంలో జరిగిన పూజల్లో సతీసమేతంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే కుటుంబానికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ మహాశివుని కరుణాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కోరారు. లయకారునిగా, అర్ధనారీశ్వరునిగా, హిందువులు కొలిచే ఆ మహాదేవుని దీవెనలతో అందరి జీవితాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్,మాజీ మండలపార్టీ అధ్యక్షులు వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ యర్కల శ్రీనివాస్‌గౌడ్, ఆలయ అర్చకులు పెండ్యాల శివప్రసాద్‌శర్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, విద్యాకమిటీ మాజీ చైర్మన్ గుండు పరమేష్‌గౌడ్,మిట్టపల్లి శివ,గద్దపాటి దానయ్య, కొమ్మనబోయిన సైదులు,రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్, నిమ్మల సత్యనారాయణ,దార బిక్షం, కొంపెల్లి యాదయ్యగౌడ్, బండారు ఆనంద్,ఐతగోని సైదులు, మద్దెల గణేష్, ఐతగోని మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**దేవరకొండ, మార్చి 08 ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని మైనంపల్లి వద్ద ప్రభుత్వం మహిళ గిరిజన డిగ్రీ కళాశాలలో శక్తి సూపర్ షీ, ఇందిరా ఫెలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఉక్కు మహిళా ఇందిరా గాంధీని ఆదర్శకంగా తీసుకోవాలని సూచించారు. అభివృద్ధిలో మహిళది కీలక పాత్ర ఉండాలన్నారు. ఆడపిల్లలను మంచిగా చదివించి ఉన్నత శిఖరాలు చేరేలా తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు. మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని,ప్రతి మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు. స్త్రీలను ప్రతి ఒక్కరు గౌరవించాలని కోరారు. ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. అలాగే విద్యార్థులకు వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి షీల్డ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, కొండ శ్రీశైలం యాదవ్, చందంపేట ఎంపిపి పార్వతీ, జెడ్పిటిసి బుజ్జి, ముక్కమల్ల వెంకటయ్య, ఎంఎ సిరాజ్‌ఖాన్, జూలూరి ధనలక్ష్మి, కొర్ర రామ్ సింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, మైనంపల్లి ఎంపిటిసి కొర్ర గౌతమి, దేవేందర్ నాయక్, బిక్కు నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి, పులిజాల వెంకటయ్య, వివిఆర్, సతీష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర





- శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు
- ఆలయాల్లో బారులు తీరిన భక్తులు
- మూసీనదిలో పుణ్య స్నానాలు చేసిన భక్తులు





**నేరేడుచర్లటౌన్ మార్చి 8 ప్రభాతవార్త :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నేరేడుచర్ల పట్టణం, మండలంలోని శివాలయాలు హరహర మహాదేవ శంభోశంకర నినాదాలతో మార్మోగాయి. మండలంలోని చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలో వేకువజామునే ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక సుప్రభాతం, అభిషేకం, మహన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య, సభ్యులు సైదులు తదితరులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక షామియానాలు, భక్తుల దర్శనం కోసం క్యూ లైన్ల ఏర్పాటు , త్రాగునీటి వసతి తదితరాలు కల్పించడంతో నేరేడుచర్ల,గరిడేపల్లి, పాలకీడు, మిర్యాలగూడ తదితర పరిసర ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. సమీపంలోని మూసీనదిలో భక్తులు పుణ్య స్నానాలు చేశారు. సోమప్ప మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు పావని దంపతులు తాగునీటి సరఫరా చేయగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్ల ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, ప్రధాన కార్యదర్శి జిలకర రామస్వామి, కందిబండ శ్రీనివాసరావు, విశ్వనాథం తదితరులు పంపిణీ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. రాత్రి సమయంలో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సిఐ చరమందరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, ఎంపిపి లకుమల జ్యోతి భిక్షం, డిసిసిబి డైరెక్టర్ దొం

డపాటి అప్పిరెడ్డి, ఎండివో సోమసుందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్‌రెడ్డి, కృష్ణారావు, భుజంగరావు, హరికృష్ణరెడ్డి, కట్ట గణేష్‌రెడ్డి, శీను, గోవర్ధన్, సైదులు, పెద్దపంగ విజయ్, రవి, బుజ్జయ్య, ప్రముఖ వ్యాపారవేత్తలు గొల్ల సుధాకర్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, మాశెట్టి సైదయ్య, మాశెటి ్ట మోహన్, ఉప్పల పుల్లయ్య, ఊట్కూరు నటరాజ్, వేమూరి నారాయణ, సతీష్ తదితరులు ప్రత్యేక పూజా కార్యాక్రమంలో పాల్గొని సేవలందించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ గట్టి బందోబస్త్ నిర్వహించారు. నేరేడుచర్లలో... నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయపూజారి ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, బిందెతీర్థం, గణపతిపూజ, పుణ్యాహవాచకం, మండపారాధన, రుద్రాభిషేకం, బసవముద్ద, భక్తి పాటల ఆర్కెస్ట్రా, రాత్రి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అత్యధిక సంఖ ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయం కోలాహలంగా కనిపించింది. ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ ్వరరావు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పల్లె పాలనలో... పవర్‌లేని ప్రత్యేకాధికారులు....!

### సమస్యల వలయంలో పంచాయతీలు

### ప్రభుత్వం నుంచి అందని ఉత్తర్వులు



**చిట్యాల రూరల్, మార్చి 08, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌ల ఐదేళ్ళ పదవీకాలం పూర్తవడంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించింది. వీరు బాధ్యతలు స్వీకరించి 36రోజులు గడుస్తున్నా చెక్‌పవర్ కల్పించలేదు. దీంతో వివిధ రకాల బిల్లుల చెల్లింపులు నిలిచిపోయి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇది వరకు సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు కలిసి చెక్ పవర్ ఉండేది. వీరు సొంతంగానైనా డబ్బులు ఖర్చుచేసి పనులు చేయించి ఆ తర్వాత బిల్లులు పెట్టుకునేవారు. కానీ ఫిబ్రవరి 1వ తేదితో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో 2వ తేది నుంచి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. ప్రభుత్వం గెజిటెడ్ స్థాయి అధికారులను గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులుగా నియమించింది. నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని 18 గ్రామపంచాయతీలను 8క్లస్టర్‌లుగా విభజించి ఒక్కో గెజిటెడ్ అధికారి రెండు నుంచి మూడు గ్రామాల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. వీరు తమ పరిధిలోని గ్రామాల్లో సొంత డబ్బులు ఖర్చుచేయడానికి ముందుకు రాకపోవడంతో గ్రామాల్లో సమస్యలు ఎక్కడికక్కడే ఉంటున్నాయి.

### పల్లె పాలనకు నిధుల ఆటంకం

ప్రతి నెల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 15వ ఆర్థిక సంఘం నిధుల కింద పిఎఫ్ఎంఎస్, ఎస్ఎఫ్‌సి జనరల్ ఫండ్ నిధులను మంజూరు చేయగా వాటిని సర్పంచులు, ఉపసర్పంచులు వారి చెక్ పవర్ ద్వారా అవసరాల మేరకు వినియోగించేవారు. ప్రస్తుతం ఆ అధికారాలను ప్రత్యేకాధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చారు. ఆర్థిక సంఘం నిధుల వినియోగం కోసం ప్రత్యేకాధికారులకు డిజిటల్‌కి ఇవ్వాల్సి ఉంటుంది. జనరల్ ఫండ్, ఎస్ఎఫ్‌సి నిధుల వినియోగం కోసం బ్యాంక్ చెక్‌లపై సంతకాలు మార్చాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ చెక్ పవర్ ఇవ్వడంలో జాప్యం జరుగుతోంది దీంతో నిధులను డ్రా చేసే అవకాశం లేకపోవడంతో పంచాయతీలు ఆర్థిక సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాల చెల్లింపు పంచాయతీల నిర్వహణ, ఇతర బిల్లుల చెల్లింపుల కోసం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని స్థానికులు అటు ప్రభుత్వంపై ఇటు అధికారులపై మండిపడుతున్నారు. ఇకనైనా ప్రత్యేకాధికారులకు చెక్ పవర్ కల్పించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు.

# మేళ్లచెరువు తిరునాళ్ల జాతరలను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్

- తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషములతో జీవించాలి
- శ్రీస్వయంభువును దర్శించుకున్న లక్ష మంది భక్తులు











**మేళ్లచెరువు మార్చి 8 ప్రభాతవార్త :** స్థానిక శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శు క్రవారం మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్స వ తిరునాళ్ల జాతర కార్యక్రమాలను కోదాడ శాసనసభ్యులు, మం త్రి ఉత్తమ్ సతీమణి పద్మావతి ప్రారంభించారు. తెల్లవారుజామున 3గంటలకు తొలి అభిషేక పూజా కార్యక్రమాలలో పద్మావతి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కలంగా లభించాలని శివపార్వతులను, సకల దేవీ దేవతలను ప్రార్ధించానని పద్మావతి అన్నారు. ఆలయ పెద్దలు, వేదపండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించి సత్కరించారు. తిరుమల తిరుపతి కళ్యాణ మండపంలో అన న్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఎమె మ్మల్యే పద్మావతి ప్రారంభించారు. తదుపరి ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందెములను ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సుమారు 1,000 దుకాణాలను, అన్ని ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. మహా శివరాత్రి సందర్భంగా స్వయంభు శివపార్వతులకు నిరంతర రుద్రాభిషేకములు, రుద్ర హోమములు, కుంకుమార్చనలు, బిళ్వ అర్చనలు శాస్రోక్తంగా కొనసాగుతున్నాయి. గణపతిస్వామివారి ని, పార్వతి పరమేశ్వరుల ఆరాధనలు, హారతులు, విశేష అర్చనలు సాంప్రదాయబద్ధంగా కొనసాగుతునా న్నయి. లక్ష మంది భక్తులతో ఓం నమశి ్శవాయ దైవ నామస్మరణతో ఆలయం అంతా మార్మోగుతున్నది. ఈరోజు రాత్రి ఆలయప్రాంగణంలో 9 లైటింగ్ ప్రభలతో భారీస్థాయిలో జరిగే సాంస్కృతిక కార్య క్రమాలను ప్రారంభించేందుకు భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్ ్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు మరొక ఇద్దరు మంత్రులు ఈ రాత్రికి ఆలయానికి చేరుకొని కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు భారీ స్థాయిలో ఏర్పాట్లను చేశారు. నేటి అర్ధరాత్రి ప్రారంభమయ్యే శివపార్వతుల



కళ్యాణ మహోత్సవాలకు పెద్ద స్థాయిలో ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఈరోజు రాత్రి లైటింగ్ ప్రభోత్సవాలను, సాంస్కృతిక కార్య క్రమాలను తిలకించేందుకు సుమారు 3లక్షల మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున 1000 మంది పోలీసులతో పటిష్ట స్థాయిలో భారీ పోలీస్ బందోబస్త్‌ను ఏర్పాటు చేశారు. ఈరోజు కార్యక్రమాలలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు, అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, జిల్లా ఎస్పీ రాహుల్ హేగ్డే, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్‌పీశ్రీధర్‌రెడ్డి, సిఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేష్, తహసిల్దార్ పోలేని జ్యోతి, ఆర్టీసి డిఎం శ్రీహర్ష, దేవాదాయశాఖ ఏసి మహేంద్రకుమార్, గుజ్జుల కొండారెడ్డి, ఆలయచైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివ విష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, ఓరుగంటి నరి ్సంహారావు, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడి ్డపద్మ గోవిందరెడ్డి, అన్నిశాఖల జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి, మండలస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు, అతి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అఖండ జ్యోతి యాత్రను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల





**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం బబర్కత్ పురలోని యాదాద్రి భవన్ నుండి యాదాద్రి క్షేత్రానికి స్వామివారి 30వ అఖండ జ్యోతి యాత్రను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ప్రతి ఏటా శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ అఖండ జ్యోతి యాత్రను చేపడతారని, ఈ యాత్రలో పాల్గొని ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని, బ్రహ్మోత్సవాల కోసం యాదాద్రి క్షేత్రంలో అన్ని ఏర్పాట్లు అధికారులు చేస్తున్నట్లు బీర్ల ఐలయ్య తెలిపారు.

## సూర్యాపేట వార్త



# దేశంలోనే అత్యధిక మెజార్టీతో రఘువీర్‌ను గెలిపించాలి

### శివపార్వతుల విగ్రహాలను అవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

### ఎమ్మెల్యే అధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ

**మిర్యాలగూడ, మార్చి 8 ప్రభాతవార్త :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ అభ్యర్థిగా ఎంపికైన కుందూరు రఘువీర్‌రెడ్డిని దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాకు చెందిన రావినారాయణరెడ్డి దేశంలోనే అత్యధిక మెజార్టీ సాధించి చరిత్ర సృష్టించారని, యువ నాయకుడు కుందూరు రఘువీర్‌రెడ్డిని సైతం జిల్లా ప్రజలు అంతకంటే ఎక్కువ మెజార్టీతో గెలిపించాలన్నారు. యువనాయకుడిని గెలిపించడం ద్వారా కాంగ్రెస్ పాలనలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చెప్పిన హామీలతో పాటు చెప్పని హామీలను సైతం చేస్తామని, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. గత పాలకులు ప్రజలకు అందుబాటులో ఉండే వారు కాదని, ప్రగతిభవన్ గేట్లు తెరిచి ప్రజాపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు దూరంగా ఉండే వారని, ప్రస్తుత పరిస్థితి మారి నిత్యం వేలాదిమందితో కాంగ్రెస్ నాయకులు కలుసుకొని ప్రజాసమస్యలను పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.

### శివపార్వతుల విగ్రహాలను అవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

మిర్యాలగూడ పట్టణంలోని చైతన్యనగర్‌లో శ్రీఉమామహేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివపార్వతుల విగ్రహాలను మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), కుందూరు జైర్‌వీర్‌రెడ్డిలతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. అన్ని వర్గాల పేదలు, ప్రజల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌పార్టీని అదరించాలని కోరారు.

### మంత్రికి గజమాలతో ఘన స్వాగతం:

మంత్రిగా ఎంపికైన తర్వాత మొదటిసారి మిర్యాలగూడ నియోజకవర్గానికి వచ్చిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) భారీ గజమాలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. పట్టణ ప్రధాన వీధుల్లో నాయకులు, కార్యకర్తలు వేలాది మందిగా ర్యాలీ చేపట్టి మంత్రికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్కైలాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, తమ్మడబోయిన అర్జున్, తలకొప్పుల సైదులు, కౌన్సిలర్ శాగం జలేందర్‌రెడ్డిజయలక్ష్మి, దేశిడి శేఖర్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, గోదాల జానకీరాంరెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి, బెజ్జం సాయి, లక్ష్మీనారాయణ, గుండు నరేందర్, సిద్దునాయక్, నిర్వాహకులు చెన్నారెడ్డి, కూనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శివ నామస్మరణతో మార్మోగిన అలయాలు

### -ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ, మార్చి 8 ప్రభాతవార్త



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అలయాలన్నీ శివ నామస్మరణతో మార్మోగాయి. శివరాత్రిని పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా పలు శివాలయాలను ప్రత్యేకంగా అలంకరించి జాగరణ వేడులకు ముస్తాబు చేశారు. తెల్లవారుజాము నుంచే అలయాలకు బారులు తీరిన భక్తులు హరహర మహాదేవ శంభో శంకర..అంటూ శివనామ స్మరణతో దద్దరిల్లాయి. మెయిన్‌బజార్ శివాలయంతో పాటు దామరచర్ల మండలం వాడపల్లి లోని శ్రీమీనాక్షి అగస్తేశ్వర అలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) ప్రత్యేక పూజలు చేసి భక్తులకు మజ్జిగ పులిహోర పంపిణీ చేశారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల సౌకర్యార్థం అలయ కమిటిలు శామియానాలు, బారికేడ్లు కట్టి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మెయిన్‌బజార్‌లోని శివాలయంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్



తిరునగరు భార్గవ్-నాగలక్ష్మిలు ప్రత్యేక పూజలు చేశారు. యాద్గార్‌పల్లి: మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో కొలువైన శ్రీపార్వతి వర్ధిని సమేత శ్రీ అగష్టేశ్వరస్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం దేవాలయంలో తెల్లవారుజాము నుండి అంగరంగ వైభవంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు, అలయ కమిటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అలయాలు మానసిక వికాస కేంద్రాలుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పూజలు చేసిన శాసనమండలి చైర్మన్ గుత్తాదామరచర్ల మండలం వాడపల్లి శ్రీమీనాక్షి అగస్తేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు ప్రత్యేక పూజలు చేశారు. అలయ కమిటి సభ్యులు వారికి పూర్ణాకుంభస్వాగతం పలికి అశీర్వవచనం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వారి చేతులమీదుగా పంపిణీ చేశారు.

# మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలి

మిర్యాలగూడ, మార్చి 8 ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో మనోధైర్యంతో ముందుకు సాగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సతీమణి బత్తుల మాధవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జనయేత్రి ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో అమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. సామాజిక బాధ్యతతో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఎమ్మెల్యే ఎప్పుడు అండగా ఉంటారన్నారు. అదే విధంగా పట్టణంలోని కెఎల్ఎన్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని బిసి సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత అధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం న్యాయవాది శ్రీదేవి, డాక్టర్లు సరిత, స్పందన, మహిళా సంఘం నాయకురాలు గాయం రజితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి మల్లేశ్వరి, అకుల పరమేశ్వరి, కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్, జయరాజు, సురేష్‌యాదవ్, మురళీయాదవ్, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, రాజ్‌కుమార్, కల్పన తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా



దినోత్సవం సందర్భంగా వాసవిమాత అధ్వర్యంలో శుక్రవారం 42వ వార్డు కౌన్సిలర్ సత్యవేణి, మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత, అర్టీసి డిపో మేనేజర్ సంధ్యారాణి, డిస్ట్రిక్ట్ ఇంచార్జి రాయపూడి భవాని, పద్మావతి, రమాదేవి, తిరునగరు పద్మావతి, గుంటూరు అనిత, అంగన్‌వాడీ టీచర్స్, అశావర్కర్స్, అర్టీసి కండక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనితక్లబ్ ప్రెసిడెంట్ కొండూరు ఇందిరా, ఉషబాల, గుండా లక్ష్మి, వీరవెల్లి శ్రీదేవి, సుష్మిత తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ డిజిటల్ ఫోటో స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులో గల ఎంఎస్ డిజిటల్ స్టూడియోను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని తమ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత స్వయం కృషితో ఎదగాలని శక్తి వంచన లేకుండా పట్టుదలతో ముందుకు సాగాలని యువత తమ తెలివి తేటలను వ్యాపార రంగంలో వినియోగిస్తూ మార్గదర్శకంగా నిలిచి నలుగురికి జీవనోపాధికి కల్పించే విధంగా ఎదగాలని అందుకు తెలంగాణ ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలపై దృష్టిసారించి వారికి తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత స్వయం కృషితో ఎదగాలని శక్తి వంచన లేకుండా పట్టుదలతో ముందుకు సాగాలని యువత తమ తెలివి తేటలను వ్యాపార రంగంలో వినియోగిస్తూ మార్గదర్శకంగా నిలిచి నలుగురికి జీవనోపాధి కల్పించే విధంగా ఎదగాలని అందుకు తెలంగాణ ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలపై దృష్టిసారించి వారికి తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. అనంతరం ఎంఎస్ డిజిటల్ పోటో స్టూడియో వీడియోగ్రఫీ నిర్వాహకులు ఆదాసు మురళీశ్రీదేవి, ఆదాసు ఈదయ్యయాదమ్మ దంపతులు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే బాలు నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార ్యక్రమంలో



ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంటు కోఆర్డినేటర్ సీరాజ్‌ఖాన్, పీఏపల్లి జడ్పీటీసీ పర్యవేక్షకులు ఏవిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, రమావత్ లాలునాయక్, బాల్‌సింగ్, పెద్దిశెట్టి సుధాకర్, బొడిగె శంకర్‌గౌడ్, నీలం శ్రీనివాస్‌యాదవ్, మావిళ్ల లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గిరి, మాజీ సర్పంచ్ కేతావత్ విజయలక్ష్మి, మునానాయక్, రమావత్ రవినాయక్, కందుల వెంకట్‌రెడ్డి, గోవర్ధన్ పురుషోత్తం, మహేష్, అందుగుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# మహిళా సాధికారిక దిశగా పని చేయాలి

త్రిపురారం,8మార్చి,ప్రభాతవార్త :



మహిళలు తమకు ఇష్టమైన రంగాలను ఎంచుకొని అందులో రాణించి మహిళా సాధికారికవైపు పని చేయాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణ ఇండిపెండెంట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు సమాజంలో అర్ధభాగమైన మహిళలను ప్రోత్సహించి తమలో దాగిఉన్న ప్రతిభాపాటవాలను ప్రదర్శించేలా కృషి చేయాలన్నారు. సామాజిక ఆర్థిక అసమానతలను తొలగించి తాము పని చేస్తున్న పలు రంగాలలో విశిష్ట ప్రతిభను చాటాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీల, ఇంచార్జ్ ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభ, ఏఆర్ఐ వంగూరి ఝాన్సీ, ఎంపిటిసి చిలుముల బుచ్చమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ వర్కర్లు, గ్రామ పంచాయతీ మహిళా కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేంద్రకుమార్, తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఇండిపెండెంట్ యూత్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## శంభో శివ శంభో.. హరహర నామస్మరణతో మారుమ్రోగిన శైవ క్షేత్రాలు

త్రిపురారం,8మార్చి,ప్రభాతవార్త :



పవిత్ర మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని శుక్రవారం మండలంలోని పలు శైవ క్షేత్రాలు శివ నామస్మరణతో మారుమ్రోగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంతోపాటు దుగ్గేపల్లి, పెద్ద దేవులపల్లి, బెజ్జికల్, నీలాయిగూడెం, బొర్రాయిపాలెం, కామారెడ్డిగూడెం, తదితర గ్రామాలలో వేకువజాముననే భక్తులు తలంటు స్నానమాచరించి ఆ గరళకంఠుడు శివనాథుడిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన శివపార్వతుల కళ్యాణానికి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. అనంతరం దాతల సహకారంతో మహాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# అండర్ పాస్‌లా, ప్రమాదాలకు నిలయాలా..

### ..స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడంతో అనేక ప్రమాదాలు

### ....ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపేది...

మోతె,8మార్చి,ప్రభాతవార్త :

నేషనల్ హైవే 365 బిబి ప్రజల రవాణా సౌకర్యార్థం ఏర్పాటు చేశారు.హైవేను దాటడం కోసం అండర్ పాస్‌లు ఏర్పాటు చేసి ప్రజల వాహనాలు వెళ్లడానికి సౌకర్యం కల్పించి ప్రభుత్వం సంబందిత రోడ్డు,భవనాల శాఖ అండ్‌పాస్‌ల వద్ద ఎటువంటి సూచికలలతోపాటు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడంతో ఈ అండర్‌పాస్‌లు ప్రమాదాలకు నిలయంగా మారాయి.ఇటీవలే మండల కేంద్రంలోని అండర్ పాస్‌లవద్ద ఆర్టీసి బస్సు కూలీల ఆటోను ఢీకొన్న సంఘటనలో ఆరుగురు మృతి చెందిన సంగతి విదితమే.ఇలాంటి సంఘటనలు మరెన్నో జరిగాయి.ఇప్పటికి కూడా ప్రజల ప్రాణాలను కాపాడటంకోసం అండర్ పాస్‌లవద్ద వేగ నియంత్రిత ఏర్పాటు చేయకపోవడం శోచనీయం.

తరచూ ప్రమాదాలు:

సూర్యాపేట నుండి ఖమ్మ వరకు 59 కిలో మీటర్ల మేర ఈ నాలు వరసల జాతీయ రహదారిపై మొత్తం 18 దాకా వంతెన అండర్ పాస్‌లు ఉన్నాయి.జాతీయ నిబంధనల పేరు చెప్పి తెల్లని రంగుతో మూడు సెంటీమీటర్ల మందంతో వేగ నియంత్రికలను ఏర్పాటు చేశారు.సర్వీస్



రోడ్డులో ఏర్పాటు చేసిన వీటివల్ల వాహన వేగాన్ని తగ్గించే పరిస్థితి లేదు.దీంతో వేగంగా వెళ్లే వాహనాలు అండర్ పాస్ వంతెనల నుంచి వచ్చే వాహనాలను గమనించక ఢీకొంటున్నాయి. దీంతో ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి.మోతె మండల కేంద్రం అండర్ పాస్ వద్ద ప్రమాదం జరిగి పది రోజులు కావస్తున్నా ఇప్పటివరకు రహదారి నిర్వాహకులు కానీ,పోలీస్ యంత్రాంగం గానీ నియంత్రికల ఏర్పాటు దిశగా ప్రయత్నాలు చేయకపోవడంపై మండల ప్రజలు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.

# శివనామస్మరణతో మారుమ్రోగిన శైవాలయాలు

### నాగులపహాడ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజి మంత్రి,ఆర్డీఆర్

పెన్‌పహాడ్,8మార్చి,ప్రభాతవార్త :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాలయాల్లో భక్తుల శివ నామస్మరణతో మారుమ్రోగిపోయింది.ఈ సందర్భంగా నాగులపహాడ్ త్రికోటేశ్వరాలయంలో మాజి మంత్రి ,సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి,మండల అధ్యక్షులు తుమ్మల సురేష్‌రావు ఆలయ కమిటి చైర్మెన్ సంకరమద్ది సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు ఇరువంటి యాదగిరి లక్ష్మి నరసింహాశాస్త్రి చేతులమీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన భక్తుల రాకతో త్రికోటేశ్వరాలయం పోటెత్తింది.వీరభద్రస్వామి ఆలయంలో సైతం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.అదేవిదంగా మండలంలోని అనంత , లింగాల గ్రామాలలోని శివాలయాల్లో భక్తులు శివరాత్రి సందర్భంగా ప్రత్యేక అర్చనలు,అభిషేకాలు నిర్వహించుకున్నారు.లింగాల గ్రామంలో శివపార్వతుల



కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి వైస్ చైర్మెర్ ఒగ్గు దేవయ్య,ముగ్గు సతీష్,నారాయణ,ప్రవీణ్‌రెడ్డి,సంకరమద్ది శ్రవణ్‌రెడ్డి, మాజి ఎంపిపి మండలి జ్యోతి పిచ్చయ్య,మాజి సర్పంచులు రాయలి లక్ష్మిశ్రీనివాస్,మండలి మల్లయ్య,బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తుముల శ్వేత,సురేష్‌రావు,బిట్టు నాగేశ్వర్‌రావు,మామిడి వెంకన్న, కన్నెకంటి వనజ,ప్రభావతి,మంగమ్మ,రామదాసు,నర్సి రెడ్డి, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

పెన్‌పహాడ్,8మార్చి,ప్రభాతవార్త :

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని నాగుల పహాడ్ త్రికేటేశ్వరాలయంలో మహాశివరాత్రి జాతర ఉత్స వాలను పురస్కరించుకొని ఏర్పాటు రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు.దేవాలయాల వద్ద క్రీడాకారులకు క్రీడలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మెన్ సంకరమద్ది సుదీర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ ఒగ్గు దేవయ్య, గౌరవాధ్యక్షులు దామోదర్‌రెడ్డి,నారాయణ,పాపిరెడ్డి,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు



నారాయణ,ప్రవీణ్‌రెడ్డి,శంకర్,మద్ది శ్రవణ్‌రెడ్డి,నకిరేకంటి వెంకన్న,ఏపూరి నాగేష్, జగ్గారెడ్డి, రాంరెడ్డి, కృష్ణారెడ్డి,తదితరులు,పాల్గొన్నారు.

## భాజపా మండల అధ్యక్షుడిగా కాశీనాథ్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షుడిగా గజరాజు కాశీనాథ్ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్‌కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లుకి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్‌కి, రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డికి, రాష్ట్ర, జిల్లా నాయకులకు గజరాజు కాశీనాథ్ శనివారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.



## శివశక్తి మహాపీఠాపీఠం వద్ద ఎమ్మెల్యే కుంభం ప్రత్యేక పూజలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం సాయంత్రం భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రమణానంద మహర్షి పీఠంలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం చేశారు. ముందుగా ఆలయ నిర్వహకులు ఘనంగా స్వాగతం పలికే చాలా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్చిమట్ల శివరాజ్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## ప్రకృతి ప్రేమికుడు దుశ్చర్ల సత్యనారాయణ

మోతె,8మార్చి,ప్రభాతవార్త :



పర్యావరణంపై ఒక మనిషికి ఉన్న అమితమైన ప్రేమకు ప్రతి రూపమే జలసాధన సమితి జాతీయ అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ నిర్మించిన మానవ నిర్మిత అడవి అని సమాచారశాఖ హక్కు పరిరక్షణ సమితి,ఎలక్షన్ వాచ్ కమిటి జాతీయ చైర్మెన్ బొమ్మరబోయిన కేశవులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాఘవపురం సమీపంలోని మానవ నిర్మిత అడవిని శివరాత్రి సందర్భంగా ఆలయాలను,గ్రామ దేవతలను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మానవ నిర్మిత అడవి కర్త దుశ్చర్ల సత్యనారాయణ,గౌని సంతోష్,అర్వపల్లి ఉపేందర్, బానోతు వీరన్న, అన్వేష్,గునగంటి నాగరాజుగౌడ్,బోనగిరి సందీప్, సంతోష్, చింతపల్లి వెంకన్న, సైదులు, అజ్మత్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజి పనులు ప్రారంభం

మోతె,8మార్చి,ప్రభాతవార్త :



మండల పరిధిలోని తుమ్మలగూడెం గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నిధులనుండి మంజూరైన డ్రైనేజి పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ,ఎంపిపి ముప్పాని ఆశ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లు కరుణాకర్‌రెడ్డి, విరండి రామాచారి,మాదాసు సైదులు, సత్యం,వెంకటేశ్వర్లు, హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### .కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షురాలు చంద్రకళ

నూతనకల్,8మార్చి,ప్రభాతవార్త :



మహిళలు అన్ని రంగాలలో రాణించి సమాజ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు,మాజి సర్పంచ్ మహేశ్వరం చంద్రకళ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ఆశావర్కర్ సంతోషను ఆమె సేవలను గుర్తించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో స్త్రీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.మహిళలు సూరం ్యకళ, పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం వేల్పుల్లి గ్రామంలోని శివ పంచాయతన దేవాలయం శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే కళ్యాణోత్సవంలో భాగంగా శుక్రవారం శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు పేద మంత్రో చరణాలతో కళ్యాణ తంతును వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు వెన్నకూచి రమాకాంత్ శర్మ, పిన్నపురెడ్డి భూపాల్ రెడ్డి, గుడిపాటి మధుసూదన్ రెడ్డి, గుడిపాటి విజయసింహారెడ్డి, గుడిపాటి అమరసింహారెడ్డి, గుడిపాటి కరుణాకర్ రెడ్డి, డి.శ్రీశైలం, గుండా ఆంజనేయులు, పి.ఆంజనేయులు, ఏనుగు సిద్ధులు, రాజాలు, కల్లూరి



ప్రభాకర్ రెడ్డి, కల్లూరు నరసింహారెడ్డి, ఆరుట్ల ప్రతాపరెడ్డి, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం నివాసులకు బోరు, మోటర్ ఏర్పాటుకు సహకరించిన ప్రభుత్వ విప్

### -కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

డబుల్ బెడ్ రూం నివాసులకు నీటి ఎద్దడిని అరికట్టేందుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీ్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే స్పందించి ఎస్‌డీఎఫ్ నిధులతో బోరు మోటార్, గ్రామంలో అదనంగా మరో రెండు నీటి మోటార్ల మంజూరికి కృషి చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా నేడు డబుల్ బెడ్ రూంల దగ్గర బోరు వేయడం, సక్సెస్ కావడం సంతోషంగా ఉందని, అందుకు




ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలిపారు. వారితోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, శివాజీ యూత్ అధ్యక్షులు కోరే మల్లేశం, స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో విశేష పూజలు

**రాజాపేట ప్రభాతవార్త:**



శ్రీరామకృష్ణ సాయి మందిరంలో శుక్రవారం అర్ధరాత్రి వరకు విశేష పూజలను నిర్వహించారు. మహాశివరాత్రి, శని త్రయోదశి పురస్కరించుకొని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలను జరిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహాన్యాస పూర్వ రుద్రాభిషేకం, శ్రీ స్వామివారిని అనేక రకాల పండ్ల రసాలు, పంచామృతాలు, ఇతర ద్రవ్యాలతో అభిషేకం చేశారు. ఓం నమశ్శివాయ నామస్మరణతో మార్మోగింది. నాలుగు గంటల పాటు ఈ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అలంకరణ, భజన, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. పల్లకి సేవ నిర్వహించారు. చేర్యాలకు చెందిన దుద్దెల రమేష్ ఆలయానికి లింగం బహుకరణ చేయగా, రాజాపేట మాజీ సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం పల్లకిని బహుకరించారు. దాతలు బస్వ శ్రీకాంత్ లావణ్య, శ్రీరాముల మల్లేశం నర్సమ్మ, బాల్ద శ్రీకాంత్ స్వర్ణలత, మంచాల శ్రీనివాసులు వరలక్ష్మి, ఆడెపు రాజు బాలమణి, కుసుమ పోచయ్య రజిత, వేముల సురేష్ రమ దంపతులు మరికొందరు శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు తమ వంతు ఆర్థిక సాయం చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా సాంప్రదాయంగా నిర్వహించేందుకు సహకరించారు. వీరికి అష్టోత్తర పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిర్రు శ్రీనివాసులు, నాల్ల శేఖర్, నంగునూరు రాజు, నంగునూరు సోమయ్య, పెద్ది సంతోష్‌కుమార్, బుడుమ సత్యనారాయణ, ఇమ్మడి నర్సిములు, ఇమ్మడి శ్రీనివాసులు, బెజగం చంద్రశేఖర్, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల రమేష్, మహిళలు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోమోగిన ఆలయాలు

**గుండాల ప్రభాతవార్త:**

హరహర మహాదేవ శంభో శంకర అంటూ భక్తుల శివనామస్మరణతో యదాద్రి జిల్లాలోని ప్రధాన ఆలయాలు మార్మోగాయి. శుక్రవారం ఉదయం నుంచే భక్తుల తాకిడితో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. శివలింగానికి రుద్రాభిషేకాలు నిర్వహించి, ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు ప్రత్యేక పూజల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ధగధగ మెరిసే విద్యుత్ దీపకాంతుల్లో ఆలయాలు దేదీప్యమానంగా వెలుగులు వెదజల్లాయి. శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.



## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

మహా శివరాత్రి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల సైదాపూర్ గ్రామంలో వీరభద్ర స్వామిని శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దర్శించుకుని, అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళ హారతి ఇచ్చి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వీరభద్ర స్వామివారిని కోరుకున్నారు.






## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం ఎంపీపీ భుక్యా సుశీల రవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల పరిషత్ నిధులతో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, నాయకులు బోయిని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యావేత్తకు సన్మానం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సామాజిక కార్యకర్త విద్యావేత్త బిజీ మౌలిని, వైద్యరంగంలో విశిష్ట సేవలందిస్తున్న ములకలపల్లి ఏఎన్ఎం సంధ్యను, గిరిజన మహిళలను ములకలపల్లి గ్రామానికి చెందిన యువకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన బాలు యాదవ్, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, మల్లెబోయిన దయాకర్, వల్లపు గౌతం, మల్లెబోయిన మహిపాల్, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరుతూ ప్రత్యేక పూజలు

**ఆలేరు ప్రభాతవార్త:**



ఆలేరు మండల కేంద్రంలో శ్రీ మహా శివరాత్రి వేడుకలు పురస్కరించుకొని, శుక్రవారం కొలనుపాక గ్రామంలో ఎంపీటీసీ అరె ప్రశాంత్ ఆధ్వర్యంలో సోమేశ్వర ఆలయంలో కాంగ్రెస్ అధిష్టానము చామల కిరణ్‌కుమార్ రెడ్డికి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని కోరుతూ అభిషేకం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొంటే మహేష్, గాదె సోమిరెడ్డి, దేగల చందు, సంపత్, పరమేష్, నాగరాజు, మధు, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

## ఎస్ఐ రవీంద్రనాయక్

నేరేడుచర్లటౌన్ మార్చి 8 ప్రభాతవార్త

క్రీడా పోటీలతో యువతీ యువకులలో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నేరేడుచర్ల ఎస్ఐ రవీంద్రనాయక్ అన్నారు. మహా శివరాత్రి సందర్భంగా నేరేడుచర్లమండలం దిర్శించర్ల గ్రామంలో వాలీబాల్ పోటీలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలు నిర్వహించడం, క్రీడాక ారులను ప్రోత్స హించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుమతుల దాతలు ప్రార్ధనబోయిన నాగరాజు, బుర్రి శ్రీను, మండల కాంగ్రెస్ కార్యదర్శి పడిగపాటి సైదిరెడ్డి, మాదిగ స్టుడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రాపోలు మహేష్, క్రీడల నిర్వహణ కమిటి



అధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశం, మాచర్లవివేక్, నన్నెపంగ నితిన్, రాపోలు అభిషేక్, షేక్ జావేద్, పంగ గణేష్, నన్నెపంగ సైదులు, కుక్కమూడి జెసి, పవన్, సైదా, పచ్చిపాలనరేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# వైభవంగా సకల దేవీ దేవతలకు ఆహ్వాన ఉత్సవం

మేళ్లచెరువు మార్చి 8 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శు క్రవారం సకల దేవీ దేవతలను మహా శివరాత్రి ఐదురోజుల కళ్యాణ బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన ఉత ్సవ కార్య క్రమాలు ఆచార సాంప్రదాయ ప్రకారంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజాజలంతో ఆలయ పరిసరాలను శుద్ధిచేసి శివరాత్రి ఉత్స వ కార్య క్రమాలు నిర్విఘ్నంగా కొనసాగాలని ఆదిపూజ గణపతిసా ్వమివారిని ఆరాధించారు. రక్షాబంధనం, పారాయణం, మంత్రపుష్పాలతో అంకురార్పణ నిర్వహించారు. పరమేశ్వరి వాహనం నందీశ్వరుడిని అష్ట మంగళ రూపాలతో సిద్ధపరిచిన ధ్వజపటాన్ని ప్రత్యేక పూజలతో ఆరాధించి ఆ లయ పవిత్ర ధ్వజస్థంభంపై ఆవిష్కృతం చేసి ధ్వజారోహణం ద్వారా సకల దేవీదేవతలకు కబురుపంపి ఆహ్వానించే బాధ్యతలను నందీశ్వరస్వామివారికి శైవ,ఆగమ విధానాలతో నిర్వహించారు. శుభములు కలగాలని వివిధ క్రతువులు, పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి ఐదు రోజుల దైవ కార్య క్రమాలలో సమస్త దేవీ దేవతలందరు తప్పనిసరిగా ఉండాలని ఆచార సాంప్రదాయానుసారం వివిధ అర్చనలు, ప్రార్ధనలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వేద పండితులు కొం కపాక రాధాకృష్ణమూర్తి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, ధర్మకర్తలు ఒరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, పద్మ, విష్ణువర్ధనశర్మ, గణేష్, గోవిందరెడ్డి, నారాయణరెడ్డి, నాగిరెడి ్డ, వెంకటేశ్వరరావు, శంభయ ్య, వెంకటేశ్వర్లు,చినబాబు, చందర్‌రావు, శంకర్, కొండారెడ్డి, నర్సింహారెడ్డితోపాటు జాతర కమిటీల సభ్యులు, భక్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళ హక్కుల సాధనకై పోరాడుదాం

## ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక

నేరేడుచర్లటౌన్ మార్చి 8 ప్రభాతవార్త

నేటి సమాజంలో రోజు రోజుకు అణిచివేయబడుతున్న మహిళల హక్కుల సాధన కోసం పోరాడుదాం అని ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొ త్తపల్లి రేణుక పిలుపునిచ్చారు. మహిళ దినోత్స వం సందర్భంగా గురువారం నేరేడుచర్లలో పివోడబ్ల్యు నియోజకవర్గ కన్వీనర్ సందా సత్తమ్మ అధ్యక్షతన నిర ్వహించిన సమావేశానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషులతోపాటు మహిళలకు సమానవేతనం కల్పించాలన్నారు. ఎంతో మంది పోరాట ఫలితంగానే ఐక్యరాజ్య సమితి 1975 మార్చి 8ని అంతరా ్జతీయ మహిళ దినోత్స వంగా ప్రకటించిందన్నారు. కానీ నేటి పాలకులు శ్రామికవర్గ స్ఫూర్తిని మరిచిపోయి మహిళ దినోత్స వాన్ని కేవలం ఒక ఉత్స వంలాగా మార్చివేయడం జరిగిందన్నారు. శ్రామిక స్ఫూర్తిని పక్కకు నెట్టి కొంతమంది మహిళలను కూడగట్టి వారికి సన్మానాల పేరుతో సత్కారాలు చేస్తున్నారని విమర్శించారు.




అందుకే ప్రగతిశీల మహిళ సంఘం ఇలాంటి వాటిని వ్యతిరేకిస్తుందన్నారు. కార్మికవర్గ స్ఫూర్తితో సమానత్వం కోసం, సమాన వేతనంకోసం, పనిగంటలు తగ్గ ించాలని, మహిళ సాధికారిత కోసం అనేక పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కన్వీనర్ వాస పల్లయ్య, పివోడబ్ల్యు నాయకులు మరియమ్మ, మాలాంబి, ఫాతిమా, సుమలత,శ్యామల, లక్ష్మి, నాగమణి, లావణ్య, బుచ్చమ్మ, ఝాన్సీ, నమ్రత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 8 ప్రభాతవార్త

మహా శివరాత్రి సందర్భంగా హుజూర్‌నగర్‌కు వచ్చిన కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డిని అంతర్జాతీయ మహిళ దినోత్స వం సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ సైదా, గౌడ్ సొసైటి ప్రెసిడెంట్ వల్లపుదాసు కృష్ణగౌడ్, ఉమెన్స్‌డే శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువా, దట్టితో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ముజావర్ షేక్ సైదా మహిళల కోటాలో ఉత్తమ్ పద్మావతిరెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. శుక్రవారం మసీదులో పద్మావతిరెడ్డికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక ప్రార్ధనల్లో వేడుకున్నట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని, స్థానికంగా ఉన్న హుజూర్‌నగర్ పట్టణ సమస్యలపై దృష్టి పెట్టి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి



తీసుకురావడానికి కృషి చేసిన, కష్టపడిన కార్యకర్తలను గుర్తించి ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షునిగా మాతంగి జోజి నియామకం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 8 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మాతంగి జోజిని నియమిస్తూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు అదూరపు శ్రీనివాస్ నియామకపత్రం అందించారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో స్థానిక నాయకుల సమక్షంలో జోజికి పార్టీ అధికార నియామకపత్రం అందించి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆదూరపు శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నియామకం చేసినట్లు తెలిపారు. మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బచ ్చలకూరి బాబు, మాజీ జడ్‌పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, గెల్లి రవి, మున్సిపాల్టీ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్, నాయకులు చిలక గురవయ ్య, అంజనపల్లి సుదర్శన్, మేడి సామేల్, సింగారపు సైదులు, గంగసాని యల్లారెడ్డి, రావూరి విజయభాస్కర్, ఆదిరెడ్డి, పిచ్చిరెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూడిక తీశారు... తొలగించడం మరిచారు..

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 8 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డ్‌లో గల సుందరయ ్యనగర్‌లో హిందు స్మశానవాటిక సమీపంలో ఉన్న పెద్ద డ్రైనేజీలో కొన్ని రోజుల క్రితం మున్సిపాల్టీ సిబ్బంది డ్రైనేజీ పూడికతీసి పక్కనే వేశారు. అయితే తొలగించిన పూడిక అక్కడనుంచి తరలించకపోవడంతో మట్టి చెత్త చెదారంతో పెద్ద గుట్టలా మారింది. ఇలా తొలగించిన పూడిక వెంటనే అక్కడ నుంచి తొలగించకపోవడంతో తిరిగి శుభ్రం చేసిన డ్రైనేజీలోకి పూడిక చెత్తా చెదారం గాలివాటం, వర్షపునీళ్ల వలన వెళ్లి మళ్లీ డ్రైనేజీ చెత్తా చెదారంతోనిండి దుర్వాసన రావడంతోపాటు పారిశుద్ధ ్య సమస్య మళ్లీ తలెత్తే అవకాశం ఉంది. మురికి కాలువను శుభ్రం చేసిన వెంటనే అక్కడ ఉన్నచెత్తను, మట్టిని తొలగించడంలో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండటంతో మళ్లీ సమస్య వచ్చే పరిస్థితి నెలకొంది. అలాగే 5వ వార్డ్‌లో చాలాచోట్ల పారిశుద్ధ్య సమస్యతోపాటు వీధి పంపుల నిర్వహణ సరిగా లేక తాగునీరు వృధా అవుతుంది. అలాగే వార్డ్‌లో విపరీతమైన దోమల కారణంగా అనేక మంది విష జ్వరాలబారిన పడుతున్నారు. వార్డ్ నిర్వహణ చూడాల్సిన కౌన్సిలర్, సంబంధిత అధికారులు



పట్టించుకోకపోవడంతో వార్డులో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక ్కడే మాదిరిగా ఉంది. అధికారులు, స్థానిక కౌన్సిలర్ ఇప్పటికైనా చర్యలు తీసుకొని వార్డు అభివృద్ధిని పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక పూజలు

**మోత్కూర్ ప్రభాతవార్త:**

శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా మోత్కూరు మున్సిపాలిటీ చైర్మన్ గుర్జం కవితా లక్ష్మీ నరసింహా రెడ్డి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోత్కూరు ప్రాంత ప్రజలపై రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. రామలింగేశ్వర స్వామి కృపతో మోత్కూరు మున్సిపాల్టిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చైర్మన్ అన్నారు. దేవాలయ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ఏప్రిల్‌లో జరగనున్న శ్రీ రామలింగేశ్వర స్వామి అగ్ని గుండాలు కార్యక్రమానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, సభ్యులు ఉయ్యాల అంజయ్య, మొరిగాల రాజయ్య,



పట్టూరి అంజయ్య, మొరిగాల వెంకన్న, బుర్ర యాదగిరి, బీసు యాదగిరి, తొట్ల యాదగిరి, భక్తులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి

**కొండమల్లేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని తమ స్వగ్రామం చింతకుంట్లలో దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతకుంట్ల గ్రామంలోని శివాలయంలోని పరమశివుడికి నెయ్యి పాలతో అభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా మహాశివరాత్రి సందర్భంగా మా స్వగ్రామంలోని శివాలయాన్ని దర్శించుకోవడంతో ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఉపవాస దీక్షలో ఆది దంపతుల స్వామివారిని దర్శించుకుంటే మహాపుణ ్యం లభిస్తుందని మహాశివరాత్రి రోజున మనస్ఫూర్తిగా పరమేశ్వరుడుని స్మరించుకుంటే నీలకంఠేశ్వరుడు తప్పకుండా అనుగ్రహం ఇస్తాడని శివలింగానికి అభిషేకం చేయించడం ద్వారా సంపూర్ణ జ్ఞానాని ్ద దేవుని ఆశీస్సులు పొంది పాపాలు పూర్తిగా తొలగి పుణ్యం వస్తుందని అభిషేకం సమయంలో దైవ విగ్రహాల నుంచి అత్యంత విలువైన శక్తులు వెలువడుతాయని అభిషేకం అంటేనే దేవుళ్లకు ఎంతో ప్రీతికరమని పండితులు చెబుతారు. అందులోనూ శివుడు అభిషేక ప్రియుడని పరమేశ్వరునికి అభిషేకం చేయించడం ద్వారా విశేష శుభ ఫలితాలను పొందవచు ్చ అన్నారు. మహా శివరాత్రి రోజున భోళాశంకరుడికి కొన్ని ముఖ్యమైన పదార్థాలతో అభిషేకం చేయిస్తే కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని చాలా మంది నమ్మకం అన్నారు. సకాలంలో వర్షాలు బాగా పడి రైతులు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో



వర్ధిల్లాలని తెలిపారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో దూదిపాల సంజనరెడ్డి, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతీరామచంద్ర మౌళీశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బాలునాయక్

**కొండమల్లేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మహాశివరాత్రి పర్వదినాని పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర మౌళీశ్వర స్వామి దేవాలయంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శివ లింగాన్ని దర్శించుకున్నారు. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బాలునాయక్‌ను ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు సాదర స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ శివరాత్రి పండుగ రోజున ఆలయంలో శివుని పూజా వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని పరమేశ్వరుడి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రతి ఒక్కరు దైవ చింతన భక్తి శ్రద్ధలతో మానసిక ప్రశాంతత కలిగి ఉండాలన్నారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి బొడిగె బాలరాజు గౌడ్, కామిశెట్టి పాండరయ్య, నీలా లక్ష్మయ్య, కేసాని లింగారెడ్డి, శ్రీరాములు, ప్రధాన పూజారులు పాల సదాశివశర్మ,



డేరం జయప్రకాశ్‌శర్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, పెద్దిశెట్టి సుధాకర్, బొడిగె శంకర్‌గౌడ్, నీలం శ్రీనివాస్‌యాదవ్, కోట్ల జగదీష్, వూరె నరేష్, కందుల వెంకట్‌రెడ్డ, రమావత్ లాలునాయక్, రమావత్ రవినాయక్, అందుగుల లింగయ్య, బాల్‌సింగ్, బోడ అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మందుల సామేల్

**తుంగతుర్తి, మార్చి 8 ప్రభాతవార్త:**

శివయ్య ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంచి పరిపాలన అందించాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో కలిగి ఉండాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అలన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పురాతన శివాలయాలు సందర్శించి, ఆలయ అర్చకులు కాటూరి రామచార్యులు, శేషశర్మ, ఎర్ర హరికృష్ణలు ప్రత్యేకంగా అభిషేకించి, పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు గ్రామస్తులు శాలువాతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ సంకినేని స్వరూపరవీందర్‌రావులు రోడ్డు విస్తరణ కార్యక్రమం గురించి ఎమ్మెల్యేతో ముచ్చటించారు. వ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఒరుగంటి సత్యనారాయణ, పెండం రామూర్తి, అజయ్‌కుమార్, పులిపంపుల సైదులుగౌడ్, కొండరాజు, అనిల్, రాంబాబుయాదవ్, గంగరాజుయాదవ్, వీరబోయిన శ్రీశైలంయాదవ్, ఒరుగంటి శ్రీనివాస్, తల్లాడ కేదారి, పాలవరపు సంతోష్, బండారు దయాకర్, సామా వెంకన్న, హేమ్లా నాయక్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కొండమల్లేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:**

గుర్రంపోడు మండల కేంద్రంలోని తేనేపల్లి గ్రామానికి చెందిన రసిక మణికంఠ గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి ముష్టిపల్లి గ్రామం నుండి రసిక మణికంఠ(16) ముష్టిపల్లి గ్రామం నుండి కొండమల్లేపల్లికి మోటార్ సైకిల్‌పై వస్తుండగా మార్గమధ్యలో కొత్తబాయి గ్రామ శివారుకు చేరుకున్న సమయంలో తను నడుపుతున్న బైకు అదుపుతప్పి రోడ్డు ప్రకన్న గల మిషన్ భగీరథ వాటర్ ఎయిర్ వాల్ సిమెంట్ పిల్లర్‌కు బలంగా ఢీకొట్టగా మృతుడికి చాతి వద్ద తలకు రక్తగాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం గ్లోబల్ హాస్పిటల్ హైదరబాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి పదిన్న గంటలకు చనిపోయాడని



మృతుడి తల్లి రసకి సునీత, భర్త లక్ష్మయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.




# అక్రమ ఇసుక రమణ చేస్తున్న ట్రాక్టర్‌పై కేసు నమోదు

**తిరుమలగిరి, మార్చి8, ప్రభాతవార్త:**

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో బిక్కెరి వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా శుక్రవారం నాడు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న శు క్రవారం ఉదయం 7గం టలకు తాటిపాముల గ్రామ శివారు నందు గల బిక్కేరు వాగు నుండి తిరుమలగిరి మండలమునకు అక్రమం గా,ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను తాటిపాముల గ్రామ శివారు నందు పటుబడి చేసి దాని ఓనరు ననుబాల యాదగిరి తండ్రి లింగయ్య మరియు డ్రైవర్‌ననుబాల హరీష్‌లపై కేసు నమోదు చేశామని వి.వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ బిక్కేరు వాక నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు.

# బూరుగడ్డ దేవాలయంలో గోమాతకు పూజలు

**హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 8 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహవేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూజకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ గోపూజ కార్యక్రమాన్ని కూన్‌రెడ్డి మీనారెడ్డి, చిత్తలూరు వెంకటలింగారావు, బాలబోయిన వెంకటేశ్వర్లు, గడ్డం గురవయ ్య లు నిర్వహించారు. ఈ కార ్య క్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి. లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, యరగాని గురవయ్య, యరగాని నర్సింహారావు, మాడుగుల మల్లయ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మోత్కూరులో పట్ట పగలే చోరీ

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మోత్కూర్ మున్సిపాలిటీలోని అంగడి బజార్‌ఉ చెందిన బట్టు లింగయ్య, అండాలు దంపతుల ఇంట్లో గురువారం పట్ట పగలే చోరీ జరిగింది. వివరాలలోకి వెళితే .. భార్య భర్తలు అయిన బట్టు లింగయ్య, అండాలు తమ మేకలను తీసుకొని అడవికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి దొంగలు ఇంటికి వేసిన తాళమును విరగొట్టి ఇంట్లో కందులు ఉన్న ఓ కుండలో దాచిన రూ.84వేల విలువైన 120 తులాల వెండి, రూ.20వేల నగదు అపహరించుకపోయినట్లు బాధితులు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఇంటికి వచ్చి వివరాలు సేకరించినట్లు చెప్పారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

మండలంలోని చౌళ్ళరామరం గ్రామపంచాయతీ ఆవరణంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం గ్రామ కాంగ్రెస్ నాయకులు కమ్మంపాటి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని, ప్రతి మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురు మహిళలను సన్మానించారు.



## ఉసిరి ఆరోగ్యానికి శ్రేష్టం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



ఉసిరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు సురేష్ జకోటియా పేర్కొన్నారు. మహాశివరాత్రి మహిళా దినోత్సవాలను పురస్కరించుకొని వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో భక్తులకు ఆమ్లా జ్యూస్ పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జకోటియా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వయస్సుతో సంబంధం లేకుండా ఆరోగ్యంపై శ్రద్ధ వహించా లన్నారు. ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఆమ్లా జ్యూస్ వల్ల విటమిన్ సి లభ్యామవుతుందని, మధుమేహ వ్యాది.గ్రస్తులకు ఉపశమనాన్ని ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్‌చంద్ర, ట్రెజరర్ గుడిగుంట్ల నాగ అఖిల్, ఓరుగంటి నిఖిల్, భరత్, ఇమ్మడి రమేష్, గరినే శ్రీధర్, వంగవీటి శ్రీనివాసరావు, దివ్వెల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ దేవరకొండ మండల అధ్యక్షుడిగా రాజు

దేవరకొండ, మార్చి 08 ప్రభాతవార్త



యువజన కాంగ్రెస్ దేవరకొండ మండల అధ్యక్షుడిగా మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన ముకురోజు రాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముకురోజు రాజు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. తనకు బాధ్యతలు అప్పగించినందుకు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జి కొర్ర రామ్ సిర్ నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూలూరి ధనలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లోకసాని శ్రీధర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్, ఎంపిపి నల్లగాసు జాను యాదవ్, గొట్టిముక్కల గ్రామం మాజీ ఎంపిటిసి జటావత్ లక్ష్మిపతి, మాజీ సర్పంచ్ కడారి అయ్యన్న, కొర్ర లక్ష్మణ్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్‌పివి టీకాతో సర్వైకల్ క్యాన్సర్‌కు చెక్ పెట్టొచ్చు - డా॥శృతి మహాంతి

**నార్కట్‌పల్లి, మార్చి 8 ప్రభాతవార్త** మహిళల్లో గర్భకోశ సమస్యలతో సర్వైకల్ క్యాన్సర్ నివాచించేందుకు హెచ్ పివి టీకాతో చెక్ పెట్టొచ్చని కామినేని వైద్య విద్యా కళాశాల ప్రిన్సిపల్ డా॥శృతి మహాంతి పేర్కొన్నారు.ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో విద్యార్థులచే భారీ ప్రదర్శన , క్యాన్సర్ నివారణ మార్గాలు తెలుపుతూ ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం స్థానిక బస్టాండ్ ఆవరణలో , చిన్ననారాయణపురం బాలికల గురుకుల కళాశాలలో సర్వైకల్ క్యాన్సర్ కారణాలు, లక్షణాలు మరియు చికిత్స విధానాలను ఆమె కూలంకశంగా తెలిపి అవగాహన కల్పించారు.మహిళలు బాలికలు జననేంద్రియాల అపరిశుభ్రత, చిన్న వయసులో వివాహం, అధిక సంతానం, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ ఉన్నవారు ఈ వ్యాధి బారిన పడతారని ఆమె తెలిపారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన లఘునాటిక ద్వారా మరింత అవగాహన కల్పించారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దాదాపు 300 మంది మహిళలలు హెచ్‌పివి టీకాను వేయించుకున్నారని మెడికల్ సూపరింటెండెంట్ డా॥లూధర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఎస్ఐ నర్సిరెడ్డి, కళాశాల గైనకాలజీ హెచ్‌ఓడి డా॥సునీత, సుధీర్, ఎస్‌పిఎం హెచ్‌ఓడి డా॥మారుతి శర్మ, పిఆర్‌ఓ కిరణ్ పాల్గొన్నారు.




# శివరాత్రి రోజు బయల్పడ్డ శివలింగం

- కలలో వచ్చాడు.... గుట్టపై వెలిశాడు...
- నల్లగుట్టపై ....నటరాజు...
- తండోపతండాలుగా వస్తున్న జనం
- శివలింగంపై బ్రహ్మసూత్రాన్ని గమనించిన పూజారులు
- గరిడేపల్లి మండలం సర్వారం శివారులో సంఘటన









గరిడేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామ శివారులో ఉన్న నల్లగుట్టపై శివరాత్రి రోజైన శుక్రవారం శివలింగం కనిపించింది. శివరాత్రి పర్వదినం రోజున ఈ శివలింగం గుట్టపై పెద్దపెద్ద రాళ్ల మధ్య ఉన్న పుట్టలో శివలింగం బయటపడటంతో ఈవిషయం కొద్దిసేపట్లోనే దావానంలా వ్యాపించింది. దీంతో బయటపడ్డ శివలింగాన్ని చూసేందుకు జనం నల్లగుట్ట వద్దకు తరలివస్తున్నారు. చూసేందుకు వచ్చిన భక్తులు పుట్ట వద్ద కనిపిస్తున్న శివలింగానికి పూజలు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం కనిపించిన ఈ శివలింగం గరిడేపల్లి, కీతవారిగూడెం గ్రామానికి చెందిన పూజారులు వచ్చి శివలింగాన్ని బయటకు తీసి చూడగా దానిపై బ్రహ్మసూత్రం ఉన్నట్లు గుర్తించి అక్కడ ఉన్న స్థానికులకు విషయం చెప్పారు. జరిగిన సంఘటనపై వివరాలు ఇలా ఉన్నాయి.

**కలలోకి వచ్చాడు....** గుట్టపై కొలువు తీరాడు...: సర్వారం గ్రామానికి పగిడి గోపి ఎంఎస్సీ బిఇడి చేశారు. గత కొంతకాలం నుంచి గోపి శివారాధన చేస్తున్నాడు. ఏడాది కాలంగా కలలోకి వచ్చిన శివుడు నేను గుట్టపై వెలిశాను అని చెప్పినట్లు తెలిపారు. కలలోకి వచ్చి ఇలా చెప్పాడు అంటే ఎవరు నమ్ముతారని ఆవిషయాన్ని తేలికగా తీసుకుని వదిలివేసినట్లు తెలిపారు. అనంతరం మళ్లి పదేపదే ఏదో ఒక రూపంలో ఇలాంటి కలలే వస్తున్నాయని, ఇంట్లో ఉన్న, గ్రామంలో ఉన్న కొద్దిమంది పెద్దలకు చెప్పినట్లు తెలిపారు. ఒకసారి తాను గుట్టపై ఉండగా ఆవు వచ్చి తనమీద తొక్కుతున్నట్లు కలలోకి వచ్చిందని దీంతో కంగారు పడి నల్లగుట్ట వద్దకు వెళ్లి ఎక్కడ వెతకాలో తెలియక ఎక్కడో ఒకచోట కొబ్బరికాయ కొట్టి దండం పెట్టుకుని వచ్చినట్లు తెలిపారు. అయినా కలలు ఆగక పోవటంతో తన కుటుంబ సభ్యులతో చెప్పి ఈవిషయం చెబితే ఎవరు నమ్ముతారని, మనసులో తనకి ప్రభుత్వం ఉద్యోగం వస్తే గుట్టపైకి వచ్చి వెతుకతానని మొక్కుకోగా ఇటీవల జరిగిన గురుకుల పలితాల్లో టిజిటి ఉద్యోగం వచ్చిందని తెలిపారు. గురువారం తనకి బాగా జ్వరం వచ్చి ఇంటిలో పడుకుని ఉండగా మధ్యాహ్న సమయంలో మళ్లి కలలోకి వచ్చి నీకు అన్నీ ఇచ్చాను, నాకేమి ఇవ్వవా అని అడగటంతో జ్వరం తగ్గగానే గుట్టపైకి వచ్చి వెలికి తీస్తానని మొక్కుకున్నట్లు తెలిపాడు. ఉదయం వరకు జ్వరం తగ్గటంతో శుక్రవారం శివరాత్రి రోజు ఉదయం నల్లగుట్టపైకి వెళ్లి వెతుకుతుండగా ఒక దగ్గర కంపచెట్ల మధ్య ఉన్న పుట్టలోకి నేరుగా సూర్య కిరణాలు పడటాన్ని గమనించినట్లు తెలిపారు. దగ్గరకు వెళ్లి చూడగా నల్లటి వస్తువ ఒకటి కనిపించిందని, ఆవస్తువు చుట్టు ఉన్న పుట్ట మట్టిని కొద్దిగా తొలగించగా శివలింగం బయటపడిందని చెప్పాడు. కనిపించిన వెంటనే భయపడి గ్రామంలో ఉన్న కొద్దిమందికి చెప్పి వెంటనే ఇక్కడకు రావాలని కోరగా గ్రామస్తులు వచ్చి చూసినట్లు తెలిపారు. విషయాన్ని గ్రామ పూజారికి తెలియచెప్పటంతో ఆయన కొంత మంది పూజారులను పిలిపించి చూపించడం జరిగిందని వివరించారు. ఈవిషయం కొద్దిసేపట్లోనే సోషల్‌మీడియాలో దావానంలా వ్యాపించింది. దీంతో ఇక్కడకు పెద్ద ఎత్తున జనం వచ్చి వెలిశిన శివలింగాన్ని చూసి పూజలు చేయటం మొదటు పెట్టారు. మహాశివరాత్రి రోజు ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం విపరీతంగా ప్రచారం జరగటంతో గరిడేపల్లి పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసిన దీనిపై చర్చించుకోవటం కనిపించింది.

## ఘనంగా మహాశివరాత్రి పర్వదినం వేడుకలు

నాగారం, మార్చి 08, ప్రభాతవార్త:-



నాగారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నాగారం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తుల సౌకర్యం కోసం ఆలయ కమిటీ సభ్యులు గుడి ప్రాంగణంలో టెంట్లు వేసి త్రాగునీరు అందుబాటులో ఉంచారు. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా శివాలయం పునరుద్ధరణ కోసం దాతలు కీర్తశేషులు బుచ్చి రాములు మనుమలు గుండా వెంకన్న, నీల శ్రీనివాసులు 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కమిటి సభ్యులు వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన వెంకట బిక్షం, కజ్జం శివాజీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కల్యాణ మహోత్సవం

తిరుమలగిరి, మార్చి 08, అర్జున్ ప్రభాతవార్త :-



తిరమలగిరి మండలంలోని వివిధ గ్రామలలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలు కిటకిటలాడాయి శివనామ స్వరంతో మారుమోగింది ఏ గుల్లో చూసిన ఓం నమశివాయ ఓం నమశివాయ అంటూ శివనామంతో మారుమోగాయి దాంట్లో భాగంగా తిరుమలగిరి పాత గ్రామంలో వేకు జాము నుండి శివునికి అభిషేకాలు అర్చనలు జరిగాయి గుండెపురి గ్రామంలో జల్వాల్పురం గ్రామాలలో భక్తుల సందడితో ఆలయాలు కిటకిటలాడాయి తిరుమలగిర మండల కేంద్రంలోని గణేష్ గుడి వద్ద ఉదయం నుండి స్వాములు అర్చన అభిషేకాలతో ఆలయం శివనామ సర్వంతో కిటికిటలాడింది దాంట్లో భాగంగా రాత్రి పార్వతి శంకరుని శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కిరణ్ శర్మ నిర్వహించగా కళ్యాణంలో గుండ శ్రీనివాస్ దంపతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన శివాలయాలు





- కిటకిటలాడిన దేవాలయాలు
- చాయా సోమేశ్వర ఆలయంలో పోటెత్తిన భక్తులు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా జడ్జీ నాగరాజు, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిలు

**నల్లగొండ, మార్చి 08, అర్బన్ ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాలు ఓం నమ:శివాయ శివనామస్మరణతో దేవాలయాలు మార్మోగుతున్నాయి. ఆలయ పాలక మండలి సభ్యులు అధికారులు దేవస్థానాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు వేకువజాము నసుంచే ఆ పరమేశ్వరుని సన్నిదికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ పరమేశ్వరులు కొలిస్తే ముక్తి అభిసుత్తుందనే నమ్మకంతో మహా శివరాత్రి ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా జడ్జి నాగరాజు, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మరియు తదితరులు పచ్చల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పురాతన దేవాలయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, మున్ముందు దేవాలయ అభివృద్ధికి విశేష కృషి చేసి భక్తులకు అన్ని రకాల సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. గత 20 సంవత్సరముల నుండి ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గంట్ల అనంతరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు సుభిక్షంగా సుఖశాంతులతో వర్థిల్లాలని ఆకాంక్షించారు మరియు ప్రజాప్రతినిదులను, అధికారులను ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గంట్ల అనంతరెడ్డిని శాలువాలతో సత్కరించి వేద బ్రాహ్మణులచే ఆశీర్వచంన అందించారు. గత సంవత్సరం కంటే ఏర్పాట్లు అత్యంత అద్భుతంగా అంగరంగ వైభవంగా ఉన్నాయని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ అందరి కృషి వలనే ఇలువంటి కార్యక్రమాలన్ని దిగ్విజయముగా అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధలకు, ట్రస్మా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పాలక మండలి సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పరికారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భాయా సోమేశ్వర ఆలయ పాలక మండలి సభ్యులు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. ట్రస్మా ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా బస్టాండ్, గడియారం సెంటర్, బాస్కర్ టాకీస్ హైదరాబాద్‌లో వీ.టీ కాలనీల నుండి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. చాయా సోమేశ్వర ఆలయంలో శుక్రవారం సాయంత్రం శివపార్వతుల కళ్యాణానికి నల్లగొండ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. శనివారం తెల్లవారు జామున 4.30 గంటలకు స్వామి వార్ల పల్లకి సేవ, అగ్నిగుండాల కార్యక్రమాలు చేపట్టనున్నారు. సాయంత్రం తెప్పోత్సవం పల్లవింపు సేవ మొదలైన కార్యక్రమాలు జరపనున్నారు. ఈ కార్యక్రమంలో చాయా సోమేశ్వర ఆలయ బైర్మన్ గంట్ల అనంతరెడ్డి, ఎ.రాజేశ్వరి మోహన్ బాబు, ఆలయ కమిటి సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# మహిళ సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 8 ప్రభాతవార్త :** మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని కోదాడ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షురాలు నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీమణి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డికి పూలమాలతో, శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా పదా ్మవతిరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆర్థిక అసమానతలు లేకుండా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మహిళ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సంక్షేమంలో భాగంగా ఎన్నోపథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. ఆరు గ్యారంటీల పథకాలకుసైతం మహిళల పేరుపెట్టడం జరిగిందనే విషయం ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. మహిళ సాధికారతకు ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా మద్దతు అందించాలన్నారు. దేశంలో మహిళలకు రక్షణ, స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. మహిళ చట్టాలు



సమర్ధవంతంగా అమలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ సాముల శివారెడ్డి, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చావా కిరణ్మయి, ఎంపిడివో లావణ్య, సీత, ఉష, కవిత, తన్నీరు మల్లికార్జున్‌రావు, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, సింగారపు సైదులు, యరగాని గురవయ్య, కుంట సైదులు, గిరిజాకుమారి, సావిత్రి పాల్గొన్నారు.

# జలాల్పురం శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**తిరుమలగిరి, మార్చి 08, ప్రభాతవార్త:** తిరుమలగిరి మండల కేంద్రంలో జలాల్పురం గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా శ్రీశ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం, శ్రీశ్రీ స్వయంభు మహాదేవ రామలింగేశ్వరస్వామి దేవాలయాలలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ప్రత్యేక పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చనలు అభిషేకాలు అనంతరం అన్నదాన కార్యక్రయంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాకాతీయులనాటి దేవాలయాల్లో ఇలాంటి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఆనాడు ఎంత వైభవంగా నిర్మించిన ఈ ఆలయాలు ఇప్పటికి చెక్కుచెదరలేదని జలాల్పురం ఆలయానికి ఎంత ప్రత్యేకత ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ ఆలయ కమిటీ ఛైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్, మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్ధన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గొలుసు దొంగల అరెస్ట్

## 4 తులాల 6 గ్రాముల బంగారం స్వాధీనం

## -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు



**మిర్యాలగూడ, మార్చి 8 ప్రభాతవార్త :** రోడ్ల వెంట ఒంటరిగా ఉన్న మహిళలతో పాటు వృద్దులను గుర్తించి వారి మెడమీద బంగారు గొలుసులు లాక్కొని వెళ్లిన ఇద్దరు దొంగలు శుక్రవారం పెద్దవూర వైజంక్షన్ వద్ద విజయపురి పోలీసులకు పట్టుబడ్డారు. మిర్యాలగూడలో డిఎస్‌పి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి రాజశేఖర్‌రాజు వెల్లడించిన వివరాల ప్రకారం..పెద్దవూర మండలం పెద్దగూడెంకు చెందిన జింకల నాగరాజు, తిప్పర్తి మండలం గంగనపాలెంకు చెందిన ఈద సతీష్‌లు డ్రైవర్లుగా పనిచేస్తూ నల్లగొండలో నివాసం ఉంటున్నారు. కొద్ది రోజులుగా పని మానేసిన ఇద్దరు వ్యసనాల బారిన పడి చైన్‌స్నాచింగ్‌లు చేస్తున్నారు. జనవరి 10న నకిరేకల్ శివారులో పశువులు మేపుతున్న ఒంటరి మహిళ వద్ద నుండి 6.2 గ్రాములు, ఫిబ్రవరి 25న ఎల్లమ్మగూడెం వద్ద వృద్ద మహిళ నుంచి 4.84 గ్రాములు, మార్చి 3న పెద్దగూడెంలో తన పొలం వద్ద ఉన్న కున్‌రెడ్డి పిచ్చమ్మ మెడ నుంచి 3.5 తులాల బంగారు పుస్తెలాడు లాక్కెళ్లారు. పిచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా శుక్రవారం వాహనాల తనిఖీలు చేస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. వారి నుండి రూ.2.20లక్షల విలువైన 4 తులాల 6గ్రాముల బంగారం,ద్విచక్రవాహనం, రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సాగర్ సిఐ భీసన్న, విజయపూరి ఎస్ఐ సంపత్, హెడ్‌కానిస్టేబుల్ అనంద్‌యోగి, కానిస్టేబుళ్లు కోటయ్య,కిషన్, రాజు, రవి, నాగరాజు, జావేద్, హోంగార్డ్స్ మధు, రాంబాబు, మట్టయ్య, వెంకటరాంరెడ్డిలను డిఎస్‌పి అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):
భూదాన్ పోచంపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, పోచంపల్లి మండల మహిళా అధ్యక్షురాలు నోముల మమత బసవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. పలువురు మహిళలను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ.. నేటి మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, రానున్న కాలంలో మహిళలు ఇంకా ముందు అడుగు వేసి దృఢ సంకల్పంతో అన్ని రంగాలలో పురుషులకు దీటుగా పనులు చేయాలని, అన్ని రంగాలలో ఉద్యోగాలు సాధించాలని, మహిళలందరూ కలిసికట్టుగా ఉండి మహిళలపై జరుగుతున్న అన్యాయాలుగాని, అక్రమాలు గాని ఎదుర్కోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం, లింగస్వామి, మహిళలు పోచంపల్లి టౌన్ అధ్యక్షులు మెరుగు



శశికళ, వారాల కృష్ణవేణి, ఇందిరమ్మ, వారాల నిర్మల, లక్ష్మి, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహాఅద్భుతమైన అడవిని సందర్శించిన జాతీయ చైర్మన్

**శివనామంతో మారుమ్రోగిన రామలింగేశ్వర స్వామి దేవాలయం**

**-ప్రత్యేక ఏర్పాట్లు చేసిన దేవస్థాన అధికారులు**

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం (శివాలయం)లో శుక్రవారం శివరాత్రిని పురస్కరించుకుని భక్తులు పోటెత్తారు. ఈ మేరకు అర్చకస్వాములు ఉదయమే శివాలయ తలుపులు తెరిచి నిత్యహవనములు, శివపంచాక్షరీ జపములు, నందీశ్వర పారాయణం, పంచసూక్త పఠనములు, మూలమంత్ర జపములు, వివిధ పారాయణములను పారాయణీకులు గావించారు. అనంతరం అభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకలను యజ్ఞబ్రహ్మ, ఆలయ సిద్ధాంతి, ఆలయ ప్రధానార్చకులు, అర్చకులు, పారాయణీకులు, పురోహితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఎం.రామకృష్ణారావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా సాయంకాలం నిత్యపారాయణం అనంతరం శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాసపూర్వక శతరుద్రాభిషేకం నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# హిందుత్వ పరిరక్షణ కోసం మోడీని బలపరచాలి

## -యాదాద్రి భువనగిరి జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర శర్మ

రాజాపేట (ప్రభాతవార్త):
హిందుత్వ పరిరక్షణ భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకునేందుకు ప్రతి భారతీయుడు మోడీ చేస్తున్న ఆధ్యాత్మిక సేవ అభివృద్ధి కార్యక్రమాలను బలపరచాలని యాదాద్రి భువనగిరి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర శర్మ తెలిపారు. శుక్రవారం కాశీలో ఉన్న ఆయన సోషల్ మీడియా ద్వారా తన అభిప్రాయాన్ని పంచుకున్నాడు. కాశీ ఇలాంటి మహిమాన్విత పుణ్యక్షేత్రం అభివృద్ధి, పవిత్ర గంగానది ప్రక్షాళన లాంటి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే కార్యక్రమాలను మోడీ చేపట్టడం ఎంతో గొప్పనైన విషయం అన్నారు. కేవలం భగవత్ స్వరూపులు మాత్రమే ఇలాంటి గొప్ప అద్భుత కార్యక్రమాలను నిర్వహిస్తారని ఆయన అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా తాను మాట్లాడుతున్నానని, మోడీని బీజేపీ నాయకుడనే భావనతో తాను మాట్లాడడం లేదని, గతంలో కాశీ పుణ్యక్షేత్రం గంగానది, ప్రస్తుత కాశీ పుణ్యక్షేత్రం గంగానది పూర్తి మార్పులతో అద్భుతంగా ఉందని అందువల్లనే తాను ఆనందభాష్పాలతో ఈ విషయాన్ని తెలియజేస్తున్నట్లు రాజేశ్వర శర్మ తెలుపగా పార్టీలకతీతంగా కులాలకతీతంగా ప్రాంతాలకతీతంగా రాజేశ్వర శర్మ వీడియో సందేశాన్ని పలువురు అభినందించారు.



# శివయ్యకు తన జీవితాన్ని అంకితం చేసిన బైరి రాజేష్ స్వామి

రాజాపేట (ప్రభాతవార్త):
రాజాపేట మండలంలోని బేగంపేట గ్రామ సమీపంలో నెలకొన్న రామలింగేశ్వరా స్వామి ఆలయంలో శుక్రవారం శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. అయితే ఇక్కడ ఒక చరిత్ర ఉంది. బేగంపేట గ్రామానికి చెందిన బైరి రాజేష్ అనే యువకుడికి 12 సంవత్సరాల వయసులో ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో రాజేష్‌ని చుట్టుకొని ఒక నాగుపాము అల్లుకుంది. దీంతో ఇంట్లో వాళ్లు బయపడి పోయారు. ఆ తర్వాత వాళ్ళ బావి దగ్గర గుడిని నిర్మించాలని కలలోకి వచ్చి దేవుడు చెప్పాడు. అదేవిధంగా తల్లిదండ్రులు, కొందరు దాతల సహకారంతో గుడిని నిర్మించారు. ఇప్పటికి ఆ నాగుపాము రాజేష్ స్వామితో గుడి దగ్గర ఉంటుందని కొందరు భక్తులు తెలిపారు. 3 సంవత్సరాలు నుండి నిత్యపూజలు నిర్వహిస్తూ రాజేష్ స్వామి గుడిలో శివనామస్మరణ చేస్తూ, తన జీవితాన్ని శివుని పూజకు అంకితం చేసుకున్నాడు. మహాశివరాత్రి కావడంతో ఉదయం నుంచే చుట్టూ పక్కల ఊరు వాళ్ళు, భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తదుపరి అన్నదానం కార్యక్రమం చేశారు. రానున్న రోజుల్లో మరింత భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరుగుతుంది రాజేష్ స్వామి తెలిపారు.



# శివరాత్రి సందర్భంగా కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

రాజాపేట (ప్రభాతవార్త):
శివరాత్రి మహా పర్వదినం సందర్భంగా రాజాపేట మండలంలోని అన్ని శైవ క్షేత్రాలు భక్తుల రద్దీతో కిటికిటలాడాయి. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు శ్రీ స్వామివారి దర్శనం చేసుకుని అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సింగారం శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం, చల్లూరు శ్రీ శివ శంకర పార్వతీ దేవాలయంలో శ్రీ స్వామివారి కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కుర్రారంలోని బసవేశ్వర ఆలయం, బూరుగుపల్లిలోని ఆలయం రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో, రఘునాథపురంలోని రామస్వామి గుట్టపైన, బేగంపేటలోని శివాలయం ఇతర గ్రామాలలో ఆలయాల్లో పూజలు జరిగాయి.

# మండలంలో శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు

మోటకొండూర్ (ప్రభాతవార్త):



మోటకొండూర్ మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఉదయం నుంచే శివాలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి శివ ఆలయాలన్ని శివనామస్మరణతో మార్మోగాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మారేడు దళాలు సమర్పించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు శివాలయాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# ఎస్ఎస్‌సి హాల్ టికెట్లు ఇవ్వకపోతే ఫిర్యాదు చేయండి: డీఈఓ

రాజాపేట (ప్రభాతవార్త):
ఎస్ఎస్‌సి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు హాల్ టికెట్లు ఇచ్చే విషయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాజమాన్యం సాకులు చెప్పి సతాయిస్తే తనకు నేరుగా ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలని, వెంటనే చర్యలు తీసుకుంటానని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన రాజాపేట విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్ఎస్‌సి పరీక్ష హాల్ టికెట్లు ఇంటర్నెట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అని డీఈఓ చెప్పారు. మాంటిసోరి స్కూల్ యాజమాన్యంపై, ప్రధానోపాధ్యాయులపై పలు ఫిర్యాదులు వచ్చాయని పూర్తి నివేదికలను ఉన్నతాధికారులకు పంపి చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు.

# రాజాపేట మండల అర్చక సంఘం అధ్యక్షులుగా శంకు భద్రప్ప

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండల ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులుగా చల్లూరు శ్రీ శివ శంకర పార్వతి దేవాలయం అర్చక స్వాములు శంకు భద్రప్పను ఎన్నుకున్నారు. గురువారం ఈ విషయాన్ని శంకు భద్రప్ప విలేకరులకు తెలియజేశారు. ఉపాధ్యక్షులుగా తిరునహరి వెంకటేశం, కార్యదర్శిగా పెంట సత్యనారాయణ, కోశాధికారిగా కోరుకొప్పుల పాండురంగ స్వాములు ఎన్నికైనట్లు చెప్పారు. ఎన్నిక సమయంలో వైరాగ్యం చంద్రశేఖర్, బొమ్మ కిషోర్, టి.వల్లూరి వెంకట భాస్కర్, చెడదీపు కృష్ణ, ఏలే విఠల్ తదితరులు పాల్గొన్నారు.

